# బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం జూన్ 12 2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## భీకర దాడులు తప్పవు

- మరోమారు ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు



**బలగం టీవీ, వాషింగ్టన్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఈరోజు రాత్రి ఇరాన్‌పై చాలా తీవ్రంగా దాడి చేస్తాం' అని తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. ట్రంప్ ప్రకటన పశ్చిమాసియా దేశాలలో ఉద్రిక్తతలను మరింత పెంచింది. కేవలం సైనిక చర్యలకే పరిమితం కాకుండా, ఇరాన్‌కు అత్యంత కీలకమైన చమురు, సహజవాయు మౌలిక వసతులపై కూడా నియంత్రణ సాధించే మిగితా 2వ పేజీలో

# రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి



- మెట్రో ఫేజ్-2 ను వెంటనే ఆమోదించాలి
- వివిధ ప్రాజెక్టులపై ప్రధానితో సిఎం చర్చలు
- ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత ముఖ్యమని వివరించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 విస్తరణ ప్రతిపాదనలను ఆమోదించాలని కూడా ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఫేజ్-2లో 7 కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు 38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ ఖర్చులో 50 శాతం వాటా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని, ఎన్‌హెచ్‌ఏఐకి 626 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఉత్తర భాగానికి సంబంధించి 90 శాతానికి పైగా భూసేకరణ అవార్డు పూర్తయిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్ ఆర్‌లో దక్షిణ భాగం నిర్మాణం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచ్‌ఎండీఏ మాస్టర్ ఎక్మి-లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని చెప్పారు. ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

లగ్గిమ్మదరాబాద్?అమరావతి?బందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్టును కలిపే 12 లేన్ ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. 120 మీటర్ల రైట్ ఆఫ్ వే తో ప్రతిపాదించిన ఈ హైవే ద్వారా సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుందని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే అవసరమైన భూసేకరణ పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత లబ్ధి చేకూరుతుందని అన్నారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఐటీ, ఐఐటీ, నల్సార్, టీఐఎఫ్ఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థలున్నాయని, ఐఐఎం ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం-2020 ఆశించిన లక్ష్యం కూడా నెరవేరుతుందని ప్రస్తావించారు.

## దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది





- విద్య,వైద్యంతోనే వికసిత్ భారత్-2047 లక్ష్యం సాధ్యం
- వెనకబాటు నిర్మూలనకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణం
- సామాజిక వెనకబాటుకు విద్యలేమి కారణంగా తేలింది
- తెలంగాణ అభివృద్ధి నమూనాపై ప్రత్యేకంగా ప్రస్తావన
- నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం రేవంత్ ప్రసంగం
- తెలంగాణాకు ఐఐఎం అసవరాన్ని గుర్తించాలని వినతి
- ప్రధాని మోడీతో ప్రత్యేక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ డబ్బు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్-6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో మిగితా 2వ పేజీలో



## గురుకుల విద్యలో మరో విప్లవాత్మక అడుగు

- అణగారిన వర్గాల విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యే లక్ష్యం
- డిగ్రీ కళాశాలలకు యూజీసీ స్కేలు
- కొత్త కోర్సులు, 9 కొత్త సీఓఈలు, ల్యాప్‌టాప్‌లు, ఆర్థిక సాయం
- టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ మూడో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో కీలక నిర్ణయాలు
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, ప్రపంచ స్థాయి విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను సామాజిక మార్పుకు ప్రధాన ఆయుధంగా భావిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్) మూడవ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశం గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ విద్య, ఉపాధ్యాయ సంక్షేమం, ఉన్నత విద్య అవకాశాల విస్తరణకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను బోర్డు ఆమోదించింది. డిగ్రీ కళాశాలల నిర్వహణ కోసం ప్రత్యేక పరిపాలనా విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు యూజీసీ వేతన స్కేలు అమలుపై సానుకూల నిర్ణయం. తీసుకున్నారు. డిగ్రీ కళాశాలలకు న్యాక్ గుర్తింపు సాధించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు. ఉన్నత విద్య కోసం దేశ, విదేశీ విశ్వవిద్యాలయాలకు వెళ్లే ఎస్సీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఆర్థిక సహాయం అందించేందుకు ఆమోదం లభించింది. 9వ తరగతి నుంచే నీట్, జేఈఈ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు మరో 9 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించాలని నిర్ణయం. క్రాఫ్ట్ టీచర్లు, ఆర్ట్ టీచర్లను టీజీటీలుగా గుర్తించే ప్రతిపాదనకు ఆమోదం.

సెలవు రోజుల్లో విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడేందుకు 'ఫోన్ మిత్ర' సౌకర్యం ఏర్పాటు చేయాలని నిర్ణయం. రాష్ట్ర కార్యాలయంలో భర్తీ చేసే పోస్టులకు రోస్టర్ విధానం అమలు చేయాలని తీర్మానం.

భవిష్యత్ ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని డిగ్రీ స్థాయిలో మిగితా 2వ పేజీలో

## అద్దె భవనాలకు ఇక స్వస్తి



- ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు
- ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో తన కార్యాలయం లో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్/రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అక్మి-దదె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిథిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అక్మి-దదె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిథిలావస్థలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన మిగితా 2వ పేజీలో

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ ఇంటర్ బోర్డు.. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలపై విద్యార్థులకు కీలక అప్‌డేట్ ఇచ్చింది. తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇంటర్ మొదటి, రెండో సంవత్సర అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేసింది. జనరల్, ఒకేషనల్ కోర్సుల విద్యార్థుల మార్కుల మెమోలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు పేర్కొంది. విద్యార్థులు తమ ఫలితాలను బోర్డు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా చెక్ చేసుకోవచ్చు. మే 13 నుంచి 21 వరకు నిర్వహించిన సప్లిమెంటరీ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 889 పరీక్షా కేంద్రాలలో 3,98,459 మంది విద్యార్థులు హాజరయ్యారు. 17 స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలలో జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తిచేసిన బోర్డు.. సకాలంలో ఫలితాలను ప్రకటించింది. విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఉపయోగించి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా తమ మార్క్స్ మెమోను సులువుగా చెక్ చేసుకోవచ్చు.



## మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

- మీనాక్షి నటరాజన్ పై తెలంగాణలో ఎక్కడా కేసు లేదు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో దేశంలో సామాన్యుడికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో బతుకుడే కష్టంగా మారిందన్నారు. నిత్యావసర ధరలు పెరుగుతూ పోతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసరాల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు. గృహిణులను ఇబ్బంది పెట్టేలా ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ వేదికగా మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై ఏఐసీసీ సమావేశంలో చర్చించామని మహేశ్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మీనాక్షి నటరాజన్‌పై కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగా మహిళా అని కూడా చూడకుండా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆగ్రహించారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.. దేశ చరిత్రలో ఇలా ఎప్పుడు జరగలేదని చెప్పుకొచ్చారు. బీజేపీ వినాశకర రాజకీయాలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

## ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు



- భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**బలగం టీవి, సిద్ధిపేట**

రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామన్నారు. పుష్కరాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ బస్టాండ్‌ని పెద్ద షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామని.. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దు చేస్తాం

- అక్కడి భూములు ఫార్మా కోసం సేకరించాం
- మీనాక్షి నటరాజన్‌కు తెలంగాణ కాంగ్రెస్ వెన్నుపోటు
- వందకోట్ల ప్రజాధనంతో సీఎం సొంతిల్లు నిర్మాణం
- మాజీ మంత్రి హరీష్ రావు ఘాటు విమర్శలు



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

ఫ్యూచర్ సిటీని వందకు వంద శాతం బీఆర్ఎస్ రద్దు చేస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వాకం వల్ల రూ.70వేల కోట్ల ఫార్మా పెట్టుబడులు పోయాయన్నారు. ఫార్మా సిటీ రద్దు చేసి భూములు వెనక్కి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. భూములు ఫార్మాకు కాకుండా మార్పులు చేస్తే చట్టం అంగీకరించదన్నారు. ఫార్మాసిటీ కోసం తాను కూడా 17 ఎకరాల భూమి ఇచ్చాను. ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడితే ఊరుకుంటామా అని అన్నారు. ఇప్పటికే పలువురు రైతులు ఈ భూములపై కేసులు వేశారు. జర్నలిస్టులపై ప్రేమ ఉంటే వివాదాలు లేని భూములు ఇవ్వొచ్చు కదా అన్నారు. . ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినా మేం వ్యతిరేకించం. పాత భూములనే వారికి ఎందుకు ఇవ్వరని హరీశ్‌రావు ప్రశ్నించారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమాచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ అగ్రనేతలను సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శిం చారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తు న్నారని ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకని ప్రశ్నించారు. ప్రజాధనం వృథా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.

## కోల్ గ్యాసిఫికేషన్‌కు హైదరాబాద్ కీలక కేంద్రం

- దేశీయ బొగ్గు వినియోగానికి నూతన దిశ
- రూ.46 వేల కోట్ల ప్రోత్సాహక పథకం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి





**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

దేశీయ బొగ్గు వనరులను సమర్థవంతంగా వినియోగించుకునే కోల్ గ్యాసిఫికేషన్ విధానానికి హైదరాబాద్ నగరం కీలక కేంద్రంగా మారిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. నగరంలోని హెచ్‌ఐసీసీ--నోవాటెల్ కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఉపరితల బొగ్గు/లిగ్నైట్ గ్యాసిఫికేషన్ ప్రోత్సాహక రోడ్‌షో' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశీయ బొగ్గులో బూడిద శాతం అధికంగా ఉండటం వల్ల గ్యాసిఫికేషన్ సాధ్యం కాదనే అభిప్రాయం ఒకప్పుడు ఉండేదన్నారు. అయితే హైదరాబాద్‌లోని బీహెచ్‌ఈఎల్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) శాస్త్రవేత్తలు దేశీయ బొగ్గును గ్యాసిఫికేషన్ చేసే సాంకేతికతను విజయవంతంగా అభివృద్ధి చేశారని తెలిపారు.తెలంగాణలోని సింగరేణి ప్రాంతంలో విస్తారమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, ఫార్మా రంగానికి కేంద్రంగా ఉన్న హైదరాబాద్ నగరం కోల్ గ్యాసిఫికేషన్ ద్వారా ఉత్పత్తి అయ్యే మిథనాల్, అమ్మోనియా, హైడ్రోజన్ వంటి ఉత్పత్తులకు పెద్ద మార్కెట్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు.

**రూ.46 వేల కోట్ల ప్రోత్సాహక పథకం**

కోల్ గ్యాసిఫికేషన్ రంగాన్ని వేగంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.46 వేల కోట్ల ప్రోత్సాహక పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ఇటీవల ఆమోదం పొందిన రూ.37,500 కోట్ల ప్రత్యేక పథకం ద్వారా దేశవ్యాప్తంగా భారీ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఊతం లభిస్తుందని చెప్పారు.ఈ పథకం ద్వారా దేశంలో సుమారు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రస్తుతం వివిధ ఉత్పత్తుల దిగుమతుల కోసం దేశం ఏటా వెచ్చిస్తున్న భారీ విదేశీ మారకద్రవ్య వ్యయాన్ని కూడా గణనీయంగా తగ్గించే అవకాశం ఉందన్నారు.చైనా, అమెరికా, దక్షిణాఫ్రికా దేశాల తరహాలో భారత్‌లోనూ ప్రపంచస్థాయి కోల్ గ్యాసిఫికేషన్ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు అవసరమైన బొగ్గు నిల్వలు, విధానపరమైన మద్దతు, రాజకీయ సంకల్పం ఉన్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే, పరిశ్రమల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఒమన్ తీరంలో భారతీయ నౌకపై దాడి



### కాల్పుల్లో ముగ్గురు నావికుల మృతి: ధృవీకరించిన మంత్రి

బలగం టీవి, న్యూఢిల్లీ

ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న సెటెబె వాణిజ్య నౌకపై అమెరికా జరిపిన దాడి కలకలం సృష్టించింది. దాడి సమయంలో నౌకలో 24 మంది భారతీయ సిబ్బంది ఉండగా.. వారిలో ముగ్గురు నావికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని షిప్పింగ్ మినిస్టర్ సర్బానంద సోనోవాల్ ధ్రువీకరించారు. ఇది విషాదకరమైన ఘటన అని, ఆ ముగ్గురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మృతులను డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేశ్‌గా గుర్తించారు. సురేశ్ తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. తమ దిగ్బంధనాన్ని ఉల్లంఘిస్తూ ఇరాన్ నుంచి చమురు రవాణా చేసేందుకు

ప్రయత్నించినందుకే ట్యాంకర్‌పై కాల్పులు జరిపామని అమెరికా సైన్యం తెలిపింది. ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా చర్యపై ఆగ్రహం వ్యక్తంజేసింది. పశ్చిమాసియాలో వాణిజ్య నౌకలు, పౌర మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆపేయాలని... అంతర్జాతీయ జలమార్గాల్లో రవాణా స్వేచ్ఛగా జరగాలని పేర్కొంది. అంతేగాకుండా దిల్లీలో అమెరికా దౌత్యాధికారి జేసన్ మిాక్స్‌ను పిలిపించి తీవ్ర నిరసన తెలిపింది. 24 మంది భారతీయులున్న మరో నౌకపై ఒమన్ తీరంలో అమెరికా నౌకాదళం మూడు రోజుల కిందట దాడి చేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా.. భారతీయ సిబ్బంది ఉన్న మరో నౌకపై తాజాగా దాడి జరిగింది. ఒమన్ తీరంలో ఆ నౌకపై అమెరికా మిలిటరీ దాడి చేసింది. వారంరోజుల వ్యవధిలో భారతీయ సిబ్బంది ఉన్న నౌకలపై అమెరికా దాడి చేయడం ఇది మూడోసారి కావడం గమనార్హం. తాజా ఘటనను ఒమన్‌లోని భారత ఎంబసీ వెల్లడించింది. ఈ రోజు ఉదయం ఒమన్‌లోని షినాస్ పోర్టు సమీపంలో నౌకపై దాడి జరిగింది. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాం అని పేర్కొంది. ఈ నౌక పేరు జలవిహార్‌గా తెలుస్తోంది.

# ఆరోగ్యశాఖలో ముగిసిన బదిలీల పక్రియ

### 157 కేడర్లలో 4,869 మంది ఉద్యోగుల బదిలీ

బలగం టీవి, హైదరాబాద్

రాష్ట్ర ఆరోగ్యశాఖలో భారీ స్థాయిలో చేపట్టిన బదిలీల పక్రియ విజయవంతంగా పూర్తయింది. వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ప్రభుత్వ వైద్య సంస్థల్లో మానవ వనరుల సమతుల్యతను కాపాడుతూ ప్రభుత్వం 157 కేడర్లలో మొత్తం 4,869 మంది ఉద్యోగులను బదిలీ చేసింది. బదిలీల్లో అత్యధికంగా పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్ పరిధిలో 2,258 మంది ఉద్యోగులు బదిలీ అయ్యారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖలోని వివిధ విభాగాలు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, టీచింగ్ హాస్పిటళ్లలో అవసరాలకు అనుగుణంగా డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిని పునర్వ్యవస్థీకరించారు. త్వరలో రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, అనుబంధ టీచింగ్ హాస్పిటళ్లలో నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) తనిఖీలు ప్రారంభంకానున్న నేపథ్యంలో ప్రభుత్వం బదిలీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. ఎన్ఎంసీ నిర్దేశిరచిన ప్రమాణాలకు అనుగుణంగా ప్రతి మెడికల్ కాలేజీలో అవసరమైన సంఖ్యలో అధ్యాపకులు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా బదిలీలను నిర్వహించింది. అదే సమయంలో ఒకే హాస్పిటల్ నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులను ఒకేసారి బదిలీ చేస్తే రోగులకు అందే సేవలపై ప్రభావం పడే అవకాశం ఉందని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో వైద్య సేవలకు ఆటంకం కలగకుండా బదిలీల పక్రియను ప్రణాళికాబద్ధంగా అమలు చేసింది.

పక్రియలో భాగంగా ఒకే స్టేషన్‌లో నాలుగు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేసిన ఉద్యోగులకు మాత్రమే బదిలీకి అవకాశం కల్పించింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ సర్వీస్ ఉన్న ఉద్యోగులకు బదిలీల అవకాశం కల్పిస్తే జిల్లాల్లోని ఆసుపత్రుల్లో డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ విషయంలో గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల స్థాయిలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను, జిల్లా కేంద్రాల్లోని టీచింగ్ హాస్పిటళ్లను బలోపేతం చేస్తోంది. ప్రజలకు అవసరమైన వైద్య సేవల్లో దాదాపు 90 శాతం సేవలను జిల్లా స్థాయిలోనే అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మౌలిక

సదుపాయాలు, మానవ వనరులను పెంచుతోంది. ఇదే వ్యూహంలో భాగంగా ఇటీవల నియామకాలు పొందుతున్న డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బందికి కూడా గ్రామీణ మరియు జిల్లా స్థాయి వైద్య సంస్థల్లోనే పోస్టింగ్‌లు ఇస్తోంది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది కొరత తగ్గడంతో పాటు ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించే ప్రయత్నం చేస్తోంది. హైదరాబాద్, వరంగల్ వంటి పట్టణాల్లోని ప్రభుత్వ హాస్పిటళ్లకు వచ్చి ట్రీట్‌మెంట్ తీసుకునే పేషెంట్లకు రవాణా, ఇతర ఖర్చుల భారం ఉంటోంది. ఈ నేపథ్యంలో జిల్లాల్లోనే అవసరమైన చికిత్స అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. బదిలీల పక్రియను పారదర్శకంగా, వైద్య సేవల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించడం ద్వారా రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసిందని ఆరోగ్యశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. దిలీల్లో దీర్ఘకాలం హైదరాబాద్ వంటి ఒకే స్టేషన్‌లో పనిచేసిన వారిని బదిలీ చేయడంతో.. జిల్లాల్లో సుదీర్ఘకాలం పని చేసిన డాక్టర్లు, సిబ్బందికి హైదరాబాద్‌కు వచ్చే అవకాశం దక్కింది. ఈ నేపథ్యంలో వారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో పేషెంట్లకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని డాక్టర్లు చెబుతున్నారు.

# రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు మంగళం

### ధాన్యం సేకరణలో తీవ్ర నిర్లక్ష్యంగా ప్రభుత్వం
### తరుగు, రవాణా పేరుతో రైతుల నుంచి 1200 కోట్లు దోపిడీ
### రైతు పక్షాన తెలంగాణ రక్షణ సేన పోరాటం
### నల్లగొండలో రైతు రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత

బలగం టీవి, నల్గొండ

తరుగు, రవాణా పేరుతో రైతుల వద్ద నుంచి రూ.1200 కోట్లు కప్పం కట్టించుకున్న సిగ్గు లేని ప్రభుత్వం ఇదంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నల్గొండలో రైతు సమస్యలపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్ ఎత్తివేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయశాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. మట్టి తల్లిని అలుసుగా చూస్తూ వ్యవసాయాన్ని కర్మకు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న సౌకర్యాలు రైతులకు కూడా ఇవ్వాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా కవిత సూచించారు. రైతును రాజు చేసేందుకు తెలంగాణ రక్షణ సేన ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని వివరించారు. అన్నదాతల కష్టాలను, వారి గొంతుకను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే నల్లగొండను వేదికగా ఎంచుకున్నట్లు టీఆర్ఎస్ చీఫ్ కవిత స్పష్టం చేశారు. ఉచిత విద్య, వైద్యం, యువతకు ఉపాధి, సామాజిక న్యాయంతో పాటు.. రైతుకు గౌరవం ఇవ్వడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆమె ప్రకటించారు. రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కవిత ధ్వజమెత్తారు. పంట చేతికొచ్చినా రైతులకు పెట్టుబడి సాయం అందలేదని.. మృగశిర కార్తె ప్రారంభమైనా ఇప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల కాలేదని మండిపడ్డారు. పెట్టుబడుల కోసం అన్నదాతలు మళ్లీ అప్పులు, తాకట్టుల వైపు వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు ధాన్యం కొనుగోళ్లలో రవాణా భారాన్ని రైతులపైనే మోపడమే కాకుండా.. క్వింటాకు 6 కిలోల తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు వ్యవసాయ శాఖపై ఒక్క సమీక్ష కూడా నిర్వహించకపోవడం.. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మూడుసార్లు రైతు భరోసాను ఎగ్గొట్టారని, రుణమాఫీ కూడా పూర్తి కాలేదని.. కేవలం ఎన్నికల సమయాన్నే చూసి నిధులు విడుదల చేస్తున్నారని విమర్శించారు. రైతులు పోరాటాలు



చేస్తేనే ప్రభుత్వం నిద్ర లేస్తోందని కవిత దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా ప్రాజెక్టులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని కవిత ఆరోపించారు. జిల్లాలో రిజర్వాయర్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశారని.. మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నల్లగొండకు కూడా నీళ్లు ఇవ్వాలని కోరారు. మరోవైపు అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తామన్న హామీ ఎటు పోయిందని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులే పెద్ద ఎత్తున అసైన్డ్ భూములను కొనుగోలు చేస్తున్నారని.. ఆ భూముల రక్షణ కోసం రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు. 'రైతు డిస్కం' పేరుతో ఉచిత విద్యుత్‌ను ఎత్తివేసేందుకు, విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని హెచ్చరించారు.తెలంగాణ రక్షణ సేన అనే ఈ కొత్త పార్టీకి, ప్రజల పక్షాన నిలిచే తమ పోరాటానికి ప్రజలందరూ సలహాలు, సూచనలు అందించి మద్దతుగా నిలవాలని కవిత కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో 10 తీర్మానాలు ఆమోదించినట్లు కవిత తెలిపారు. రైతు డిస్కం వద్దని, యూరియా యాప్ తీసేయాలని, బకాయి పడ్డ రైతు భరోసా తక్షణమే అందించాలని, కౌలు రైతులను గుర్తించి వారికి రైతు భరోసా ఇవ్వాలని, రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని, మూసీ నదిలో కాలుష్యాన్ని నివారించాలని, నిమ్మ, బత్తాయి రైతులకు అండగా నిలవాలని, పత్తి రైతుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవాలనపి, రైతు సమస్యలపై ఉమ్మడి కార్యాచరణతో భవిష్యత్ ఉద్యమాలు చేయాలని తీర్మానించారు. .

# సిబిఎస్ఇ ఆన్ స్క్రీనింగ్ లోపాలు..బయటపెట్టిన 19 ఏళ్ల కుర్రాడు

### ఏకంగా కాన్పూర్ ఐఐటిలో జాబ్

బలగం టీవి, కాన్పూర్

సీబీఎస్ఈ ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ మూల్యాంకన పక్రియలో లోపాలపై దేశవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ లోపాలను బయటపెట్టిన యువతలో 19 ఏళ్ల నిసర్గ అధికారి కూడా ఒకరు. తాజాగా అతడిని ఐఐటీ కాన్పూర్ నియమించుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. తమ సైబర్ డిఫెన్స్ రీసెర్చ్ సెంటర్ నిసర్గ అధికారిని ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్, థ్రెట్ ఇంటెలిజెన్స్ ఇంజినీర్‌గా నియమిస్తున్నట్లు ఐఐటీ కాన్పూర్ వెల్లడించింది. దీనిపై ఈ విద్యాసంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ మహీంద్ర అగర్వాల్ మాట్లాడుతూ.. 'నిసర్గ అధికారి ఎంతో నైపుణ్యం ఉన్న యువ ఇంజినీర్. అతడికి చిన్న వయసులోనే అద్భుతమైన సాంకేతిక సామర్థ్యాలున్నాయి. ఈ నియామకంతో సైబర్ సెక్యూరిటీ రంగంలో అతడికి మరిన్ని అవకాశాలు లభిస్తాయి. దీంతోపాటు మా విభాగం కూడా బలోపేతం అవుతుందని భావిస్తున్నాం. గతంలోనూ మా సైబర్ విభాగంలో ఇలా యువ ఇంజినీర్లను నియమించుకున్నాం అని వెల్లడించారు. కాంట్రాక్టు విధానంలో అతడిని ఐఐటీ కాన్పూర్ నియమించుకున్నట్లు యాజమాన్యం తెలిపింది. అయితే, అతడి వేతనం, ఇతర వివరాలను విద్యాసంస్థ వెల్లడించలేదు.నిసర్గ అధికారి ఈ ఏడాదే 12వ తరగతి పూర్తిచేశాడు. అతడి కుటుంబంలో ఎవరూ సైబర్ సెక్యూరిటీ రంగంలో లేరు. తల్లిదండ్రులిద్దరూ ఫైనాన్స్ రంగంలో పనిచేస్తున్నారు. కోడింగ్ మీదున్న ఆసక్తితో ఆరేళ్ల వయసు నుంచే దాన్ని నేర్చుకోవడం మొదలుపెట్టాడు. ఆరోతరగతికి వచ్చాక.. సైబర్ సెక్యూరిటీపై దృష్టిపెట్టాడు. 'క్యాప్చర్ ది ఫ్లాగ్' వంటి హ్యాకింగ్ పోటీల్లో పాల్గొని పలు బహుమతులు గెలుచుకున్నాడు. ఇటీవల సీబీఎస్ఈలోని ఆన్ స్క్రీన్ మార్కింగ్ పోర్టల్‌లో లోపాలను గుర్తించిన నిసర్గ.. ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి చెందిన సైబర్ సెక్యూరిటీ విభాగం సెర్ట్-ఇన్ దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో అతడి పేరు జాతీయ మీడియాలో మార్మోగింది. తాజా నియామకంపై నిసర్గ మాట్లాడుతూ.. 'ఫుల్‌టైమ్ సైబర్ సెక్యూరిటీ విభాగంలో పనిచేయడం ఆనందంగా ఉంది. అయితే, వేతనం నేను అనుకున్న దానికంటే తక్కువగానే ఉందని పేర్కొన్నాడు.

# భీకర దాడులు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

దిశగా అడుగులు వేయనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌కు ప్రధాన చమురు ఎగుమతి కేంద్రంగా ఉన్న ఖర్గ్ ద్వీపం సహా పలు చమురు మౌలిక వసతులను నియంత్రణలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. గతంలో వెనెజువెలాపై అనుసరించిన వ్యూహంతోనే ఇరాన్‌ను నియంత్రణలోకి తీసుకుంటామన్నారు. ఇరాన్ నౌకాదళం, వాయుసేన, రాడార్, క్షిపణి నిరోధక వ్యవస్థలతో పాటు రక్షణ రంగానికి చెందిన అన్ని వ్యవస్థలు ఇప్పటికే నాశనమయ్యాయి. సమీప భవిష్యత్తులో ఖర్గ్ ద్వీపాన్ని, ఇతర చమురు కేంద్రాలను స్వాధీనం చేసుకుని ఆయా మార్కెట్లపై నియంత్రణ సాధిస్తాం. వెనెజువెలాలో చేసిన మాదిరిగానే ఇరాన్‌లో కూడా మా ప్రణాళిక ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

# అద్దె భవనాలకు ఇక స్వస్తి

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అక్కి-దదె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో ఇప్పటికే సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ లలో భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు కూడా ప్రారంభించుకున్నామని తెలిపారు. జిల్లా నియోజక వర్గ కేంద్రాలల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండు డిఐజి, నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నాలుగు వేల చదరపు అడుగుల నుంచి పది వేల చదరపు అడుగులు ఉండేలా ఒకే నమూనాలో నిర్మించాబోతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని త్వరలోనే క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించబోతున్నామని వెల్లడించారు.



# ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

### ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ
### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

బలగం టీవి, హైదరాబాద్

ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. గురువారం జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు, పాత ఆయకట్టుకు స్థిరీకరణ చేస్తామన్నారు. మున్నేరు - పాలేరు అనుసంధానం.. ఖమ్మం, సూర్యాపేట రైతులకు వరమన్నారు. విద్యుత్ ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటిని మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భద్రాచలం, ఖమ్మం వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని.. ప్రతి ప్రాజెక్టుకు గడువులు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

(మొదటి పేజీ తరువాయి)

ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు. టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్- 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్-2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే సమావేశానంతరం సిఎం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల అనుమతులపై చర్చించారు. మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో రెండో దశ తదితర ప్రాజెక్టులపై చర్చించారు.

# ఎల్‌నినో ప్రభావంతో వర్షాభవం

### ఆరుతడి పంటలు వేసుకుంటే మంచిది

బలగం టీవి, హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో అధిక నీరు అవసరం ఉన్న వరి, మిరప వంటి పంటలకు బదులుగా నూనె గింజలు, పప్పుధాన్యాలు, తృణధాన్యాలు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ రైతులకు సూచించారు. గురువారం సింగరేణి మండల పరిధిలోని పలు విత్తనాల దుకాణాలను ఏడీఏ తనిఖీ చేశారు. అనంతరం సీతారాంపురం, అప్పాయిగూడెం గ్రామాల్లో రైతులతో సమావేశమై వ్యవసాయ సూచనలు చేశారు. భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడే విత్తనాలు విత్తుకోవాలని, లైసెన్స్ పొందిన విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లో తిరుగుతూ ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించే దిశగా యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా, డీఏపీకి ప్రత్యామ్నాయంగా నానో డీఏపీ వినియోగించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) బి.నరేశ్, ఎస్కే.మున్నీ పాల్గొన్నారు.

# గురుకుల విద్యలో మరో విప్లవాత్మక అడుగు

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయం. హైదరాబాద్‌లో టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ ఆధ్వర్యంలో ఫార్మసీ కళాశాల స్థాపనకు సూత్రప్రాయ ఆమోదం. గురుకుల విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఫౌండేషన్ సెంటర్లను బలోపేతం చేయడం, అదనపు స్జబెక్ట్ నిపుణులను నియమించడం. క్రీడలు, వృత్తి విద్య అభివృద్ధి కోసం స్పోర్ట్స్ కోచ్‌లు, వొకేషనల్ లెక్చరర్ల సేవలను కొనసాగించడం.డిగ్రీ విద్యార్థుల్లో విద్యా ఏకాగ్రత పెంపు కోసం మొబైల్ ఫోన్ వినియోగంపై అమలులో ఉన్న నిబంధనలను కొనసాగించడం. విద్యార్థుల పోషకాహార ప్రమాణాలు మెరుగుపరిచేందుకు అన్ని గురుకులాల్లో ఉమ్మడి మెనూ విధానాన్ని అమలు చేయడం. పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల పారితోషికాలను పెంచేందుకు ఆమోదం. 133 విద్యాసంస్థలకు సొంత భవనాలు రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న 133 గురుకుల విద్యాసంస్థలకు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా చర్చించాలని బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ తీర్మానించింది. విద్యార్థులకు అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమని సభ్యులు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్య ద్వారానే సామాజిక సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల పిల్లలు ప్రపంచ స్థాయి విద్యను అందుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గురుకుల విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, ఉన్నత విద్య అవకాశాల విస్తరణ, సాంకేతిక విద్య ప్రోత్సాహానికి మరింత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సమావేశంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేష్ ధోత్రే, బోర్డు ఆఫ్ గవర్నర్ కౌన్సెల్ సభ్యులు ప్రొఫెసర్ కాశీం,టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి (ఎఫ్ఏసీ) కంభంపాటి శారద, క్ష్మిఉక్ష్మిచిఖీఇఎక్ష్మిూ కార్యదర్శి సీతాలక్ష్మి, టీజీఆర్‌ఈఐఎస్ కార్యదర్శి డాక్టర్ జి. ఉషారాణి, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యదర్శి అభిలాష అభినవ్, ప్రొఫెసర్ డీఎస్ఆర్ రాజేందర్ సింగ్, ఓఎస్డీ వై.జె. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, ప్రపంచ స్థాయి విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను సామాజిక మార్పుకు ప్రధాన ఆయుధంగా భావిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్) మూడవ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశం గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ విద్య, ఉపాధ్యాయ సంక్షేమం, ఉన్నత విద్య అవకాశాల విస్తరణకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను బోర్డు ఆమోదించింది. డిగ్రీ కళాశాలల నిర్వహణ కోసం ప్రత్యేక పరిపాలనా విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు యూజీసీ వేతన స్కేలు అమలుపై సానుకూల నిర్ణయం. తీసుకున్నారు. డిగ్రీ కళాశాలలకు న్యాక్ గుర్తింపు సాధించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు. ఉన్నత విద్య కోసం దేశ, విదేశీ విశ్వవిద్యాలయాలకు వెళ్లే ఎస్సీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఆర్థిక సహాయం అందించేందుకు ఆమోదం లభించింది. 9వ తరగతి నుంచే నీట్, జేఈఈ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల కు విద్యార్థులను సిద్ధం చేసేందుకు మరో 9 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించాలని నిర్ణయం. క్రాఫ్ట్ టీచర్లు, ఆర్ట్ టీచర్లను టీజీటీలుగా గుర్తించే ప్రతిపాదనకు ఆమోదం.

సెలవు రోజుల్లో విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడేందుకు 'ఫోన్ మిత్ర' సౌకర్యం ఏర్పాటు చేయాలని నిర్ణయం. రాష్ట్ర కార్యాలయంలో భర్తీ చేసే పోస్టులకు రోస్టర్ విధానం అమలు చేయాలని తీర్మానం.

భవిష్యత్ ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని డిగ్రీ స్థాయిలో

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయం. హైదరాబాద్‌లో టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ ఆధ్వర్యంలో ఫార్మసీ కళాశాల స్థాపనకు సూత్రప్రాయ ఆమోదం. గురుకుల విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఫౌండేషన్ సెంటర్లను బలోపేతం చేయడం, అదనపు స్జబెక్ట్ నిపుణులను నియమించడం. క్రీడలు, వృత్తి విద్య అభివృద్ధి కోసం స్పోర్ట్స్ కోచ్‌లు, వొకేషనల్ లెక్చరర్ల సేవలను కొనసాగించడం.డిగ్రీ విద్యార్థుల్లో విద్యా ఏకాగ్రత పెంపు కోసం మొబైల్ ఫోన్ వినియోగంపై అమలులో ఉన్న నిబంధనలను కొనసాగించడం. విద్యార్థుల పోషకాహార ప్రమాణాలు మెరుగుపరిచేందుకు అన్ని గురుకులాల్లో ఉమ్మడి మెనూ విధానాన్ని అమలు చేయడం. పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల పారితోషికాలను పెంచేందుకు ఆమోదం. 133 విద్యాసంస్థలకు సొంత భవనాలు రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న 133 గురుకుల విద్యాసంస్థలకు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా చర్చించాలని బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ తీర్మానించింది. విద్యార్థులకు అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమని సభ్యులు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్య ద్వారానే సామాజిక సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల పిల్లలు ప్రపంచ స్థాయి విద్యను అందుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గురుకుల విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, ఉన్నత విద్య అవకాశాల విస్తరణ, సాంకేతిక విద్య ప్రోత్సాహానికి మరింత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సమావేశంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేష్ ధోత్రే, బోర్డు ఆఫ్ గవర్నర్ కౌన్సెల్ సభ్యులు ప్రొఫెసర్ కాశీం,టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి (ఎఫ్ఏసీ) కంభంపాటి శారద, క్ష్మిఉక్ష్మిచిఖీఇఎక్ష్మిూ కార్యదర్శి సీతాలక్ష్మి, టీజీఆర్‌ఈఐఎస్ కార్యదర్శి డాక్టర్ జి. ఉషారాణి, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యదర్శి అభిలాష అభినవ్, ప్రొఫెసర్ డీఎస్ఆర్ రాజేందర్ సింగ్, ఓఎస్డీ వై.జె. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అందుబాటులో ఉండాలి.. వైద్యం అందించాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల,**

వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల సుందరయ్య నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)లో జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఏ ఎన్ సీ నమోదు, ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు. వ్యాక్సిన్ గది, మందులు పరిశీలించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు, చికిత్స పొందేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు. సబ్ సెంటర్ లలో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.



## అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుంది

**సింగిల్ విండో ఛైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి**

**బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట కేడీసీసీ బ్యాంకులో పనిచేస్తున్న సూపర్వైజర్ నరేష్ మరియు క్యాషియర్ రాహుల్ వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎల్లారెడ్డిపేట అధ్యక్షులు శ్రీ గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని పనిచేస్తేనే తగిన గుర్తింపు వస్తుందని అన్నారు ఉద్యోగులు ఇక్కడి నుండి ట్రాన్స్ఫర్ అయినవారు అక్కడ కూడా మంచిగా విధులు నిర్వర్తించి తద్వారా మనకు తగిన గుర్తింపు వస్తుందని వారి యొక్క సేవలను కొనియాడుతూ పిఎసిఎస్ కు సంబంధించిన వ్యవహారాలలో చాలా చక్కగా విధులు నిర్వహించారని అన్నారు వారు భవిష్యత్తులో కూడా మంచిగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ దామోదర్ , సిబ్బంది సహకార సంఘాల సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు

## పారదర్శక దర్యాప్తుతో

# నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి..

**- ఎస్పీ మహేష్ బి. గితే.**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో నమోదయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా, నిష్పాక్షికంగా దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు.వేములవాడ సబ్–డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో అవసరమైతే న్యాయ సలహాలు తీసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని పేర్కొన్నారు.పెండింగ్ నాన్–బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించి, నిందితుల అరెస్టులో నిర్లక్ష్యానికి తావివ్వవద్దని అన్నారు.పోలీసుల ప్రవర్తనే శాఖ ప్రతిష్ఠను నిర్ణయిస్తుందని, విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి సీఐ , ఎస్.ఐ తమ పరిధిలో స్థానిక ఇంటెలిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ముందస్తు సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పోలీసు శాఖపై విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈసమావేశంలో డిఎస్పీ లు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు , సిఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, మధుకర్, ఎస్ఐ లు కిరణ్ కుమార్,రమాకాంత్, రమేష్, రామ్మోహన్, ప్రేమనందం, మోతిరాం, సిబ్బంది పాల్గొన్నారు

# ప్రైవేటు బడులకు దీటుగా సర్కారు బడులు



**నాణ్యమైన విద్య - ప్రభుత్వ పాఠశాలలకే సాధ్యం**

**నమ్మకంతో పిల్లలను చేర్పించండి**

**దుమాల సర్పంచ్ సోమారపు శరవింద్**

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ఉపాధి హామీ పని ప్రాంతంలో గ్రామ ప్రజలకు దుమాల గ్రామ సర్పంచ్ సోమారపు శరవింద్ అధ్వర్యంలో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలందరిని చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మండలంలో పెద్దపెద్ద ప్రైవేటు రంగ బడులకు దీటుగా సర్కారు బడిలోనే విద్య బోధన నేర్చుకొని అధిక మార్కులు విద్యార్థులు సాధిస్తున్నారని అన్నారు. దుమాల గ్రామ పాఠశాలల్లో అన్ని సదుపాయాలతో పాటు అంకితభావం ,అనుభవం ,అర్హత కలిగిన ఉపాధ్యాయ బృందం ఉందని,నమ్మకంతో పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్య పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ దుమాల , ఎంపీపీఎస్ దుమాల ఉపాధ్యాయ బృందంమరియు వార్డు సభ్యులు , తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# మున్నూరు కాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో బద్ది పోచమ్మకు బోనాలు..



**బలగం టీవీ , రుద్రంగి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో గురువారం మున్నూరు కాపు పటేల్ సంఘం - 2 ఆధ్వర్యంలో గ్రామదేవత బద్ది పోచమ్మ, పోచమ్మ అమ్మవారు, తాతమ్మలకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఉదయం నుంచే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ బోనాలను తలపై మోసుకుంటూ ఆలయానికి చేరుకున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు.

అనంతరం సంప్రదాయం ప్రకారం యాటా పిల్లలను కొయ్యడం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు పటేల్ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ... గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని, ఈ ఏడాది వర్షాలు బాగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పటేల్ సంఘ సభ్యులు నాయిని రవి,నాయిని శ్రీను,అల్లూరి మహేష్ ,సిరవేణి గంగారెడ్డి,తోట మధు,పుప్పాల జలేందర్, నాయిని రెడ్డి,అల్లూరి నడిపి నర్సయ్య, మహిళలు, యువతి, యువకులు పాల్గొన్నారు.




## రెడ్డి సంఘం నూతన అధ్యక్షుడు శివారెడ్డిని ఘనంగా సన్మానించిన సర్పంచ్ నాయిని నవీన్ కుమార్

**బలగం, టీవీ ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలంలోని వెల్జిపురం ఆదర్శ రెడ్డి సంఘ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఓరం శివారెడ్డిని గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ పటేల్ ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు శివారెడ్డి తో పాటు ఉపాధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మందటి వెంకటరెడ్డి వంగపల్లి లక్ష్మారెడ్డిలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గుండ వెంకటేశం,దేశెట్టి బాబు చందర్‌లి, మూల బాల్ రెడ్డి, వంగపేల్లి కనకారెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, మందాటి బాల్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రాజన్న ఆలయం వద్ద 150 మంది పేద భక్తులకు అన్నదానం



**స్వీట్లు పంపిణీ చేసిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్...**

**బలగం టీవీ, రాజన్నసిరిసిల్ల:**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయం వద్ద మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 1888 రోజులుగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 150 మంది పేదలు, భక్తులకు అన్నప్రసాదంతో పాటు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన చిన్నారి బొడ్డుపల్లి ప్రణతి పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు కిరణ్ కుమార్, అపర్ణ దంపతులు అన్నదాతలుగా వ్యవహరించారు. అలాగే చిన్నారి మల్లెల అక్షయ పుట్టినరోజు సందర్భంగా వాసురెడ్డి కల్పన దంపతులు, ఆశ్రిత రెడ్డి, అక్షయ రెడ్డి తదితరులు సహకారం అందించారు.

అన్నదాన కార్యక్రమానికి శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు--స్నేహలత దంపతులు, ప్రతాప--స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్--జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ--సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ--బాలచందర్ రాజు దంపతులు తదితరులు ఉన్నారు. పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, ఇతర శుభ సందర్భాల్లో పేదలకు ఒక్క పూట అన్నదానం చేయాలనుకునే దాతలు ట్రస్ట్‌ను సంప్రదించాలని నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, వొడ్యాల వేణు, ప్రతాప్ నటరాజు, సగ్గు రాహుల్, పసుల శ్రీనివాస్, మఠం శివకుమార్, గొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## శుభకార్యాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి...

**బలగం టీవీ, రాజన్నసిరిసిల్ల:**

వేములవాడ నియోజకవర్గ పరిధిలో పలు శుభకార్యాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. కోనరావుపేట మండలం మంగళ్ళపల్లె గ్రామ బీఆర్ఎస్ శాఖ అధ్యక్షులు గెంటె శ్రీనివాస్ యాదవ్ స్వగృహంలో జరిగిన శుభకార్యానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చందుర్తి మండలం మూడపెల్లి గ్రామంలో జరిగిన “బద్దం” వారి నామకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ శరత్, మల్యాల దేవయ్య, ఉప సర్పంచ్ రవి, బాపురావు, మల్లేశం, సత్తయ్య, దేవరాజు, బొప్ప వెంకన్న, ఏలీయా తదితరులు పాల్గొన్నారు.





# సంక్షోభంలో తృణమూల్ కాంగ్రెస్

**రాజ్యసభకు ఎంపి రాజీనామా ప్రకటన**

**పార్టీని వీడిన ప్రకాశ్ చిక్ బరైక్**

**బలగం టీవీ, న్యూఢిల్లీ**

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. సీనియర్ నేతలు పార్టీని వీడుతున్నారు. రాజీనామాల పరంపర కొనసాగుతోంది. మూడు రోజుల క్రితం సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నిన్న మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె బీజేపీలో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. గురువారం ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ప్రకాశ్ రాజీనామాతో రాజ్యసభలో టీఎంసీ ఎంపీల బలం 10కి పడిపోయింది. అయితే, ఇది ఆరంభం మాత్రమేనని, వచ్చే వారం మరి కొంతమంది ఎంపీలు కూడా రాజీనామా చేసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మమతా బెనర్జీకి నమ్మిన బంటుగా ఉన్న సుఖేందు శేఖర్ రాయ్ పార్టీని వీడటంతో సంక్షోభం మొదలైంది. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు. దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. దాదాపు 64 మంది ఎమ్మెల్యేలు రెబల్స్‌గా మారారు. సంక్షోభం కారణంగా మమతా బెనర్జీ దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తీవ్ర సంక్షోభం నేపథ్యంలో టీఎంసీ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం.

# సుప్రీం కోర్టులో మీనాక్షి నటరాజన్ పిటిషన్

**నేడు విచారణ చేస్తామని చెప్పిన సుప్రీం**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైన క్రమంలో.. ఈ అంశంపై తక్షణమే విచారణ చేపట్టాలని మీనాక్షి గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. మీనాక్షి తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదిస్తున్నారు. తప్పుడు రీతిలో మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. కానీ రాజ్యసభ ఎన్నిక ప్రక్రియ ముగిసిన తర్వాతే ఎలక్షన్ పిటిషన్ నమోదు చేయాలని మీనాక్షికి సుప్రీంకోర్టు చెప్పినట్లు తెలుస్తోంది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణకు ఆమోదించింది. మధ్యప్రదేశ్‌లో మూడు రాజ్యసభ సీట్ల కోసం జూన్ 18వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అయితే మంగళవారం అనూహ్య పరిణామం చోటుచేసుకున్నది. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అరవింద్ శర్మ అకస్మాత్తుగా మీనాక్షి నటరాజన్ పిటీషన్‌ను తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి జలక్ తగిలింది. మీనాక్షి అసంపూర్ణంగా డాక్యుమెంట్లు సమర్పించినట్లు అరవింద్ శర్మ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. తనపై కోర్టు కేసు ఉన్న విషయాన్ని ఆమె ఫామ్ 26లో పొందుపరచలేదని ఆర్వో తెలిపారు.

2025 అక్టోబర్‌లో హైదరాబాద్ కోర్టుకు నోటీసుకు నటరాజన్ స్పందించారని, కానీ ఫామ్ 26లో ఈ విషయాన్ని చెప్పలేదని రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు. తెలంగాణలో మీనాక్షిపై కేసు నమోదు అయ్యిందని బీజేపీ అభ్యర్థి మహేశ్ కేవత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జూన్ 8వ తేదీన నామినేషన్ ఫైలింగ్‌కు చివరి తేది. మంగళవారం రోజున ఆ పేపర్లను స్క్రూటినీ చేశారు.



దీంతో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నాటరాజన్ తన నామినేషన్‌ను తిరస్కరించినందుకు సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని ఆమె కోర్టును కోరారు. శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరపనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. రాజ్యసభ ఎన్నికలు జూన్ 18న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ జూన్ 9వ తేదీన నామినేషన్ దాఖలు చేశారు. మీనాక్షి నటరాజన్ ప్రస్తుతం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) నుంచి తెలంగాణ ఇన్‌ఛార్జీగా ఉన్నారు.



# జగన్, షర్మిల శవ రాజకీయాలు మానుకోవాలి

**బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ విమర్శలు**

**బలగం టీవి, విజయవాడ**

జగన్, షర్మిల శవ రాజకీయాలు మానుకోవాలని బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ధ్వజమెత్తారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు విస్తృతమైన కార్యాచరణను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. తిరుపతి వేదికగా జరగబోయే భారీ ఎన్డీఏ సభలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, బీజేపీ అగ్రనేతలు పాల్గొని కూటమి భవిష్యత్తు ప్రణాళికను వివరించనున్నారని తెలిపారు. 12 ఏళ్ల మోదీ పాలనలో దేశం సాధించిన ప్రగతిని, ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని ప్రతి ఇంటికీ తీసుకెళ్తామని, 2047 నాటికి 'వికసిత్ భారత్, వికసిత్ ఏపీ' లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ఇటీవల విశాఖ స్టీల్ ఎక్స్మి-లాంట్ ఐరన్ ఓర్ ప్రమాదంలో కార్మికులు మరణించడం అత్యంత బాధాకరమని పీవీఎన్ మాధవ్ అన్నారు. జగన్ అక్కడకు వెళ్లి మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. శవాలను అడ్డం పెట్టుకుని జగన్ రాజకీయం చేయడం మానుకోవాలని హితవుపలికారు. విశాఖ స్టీల్ ఎక్స్మి-లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి, అది ప్రైవేటు పరం కాకుండా ఆపింది తామేనని స్పష్టం చేశారు. 'స్టీల్ ఎక్స్మి-లాంట్ ప్రైవేటు పరం కాకుండా నేనే చేశాను అని జగన్ ఎలా చెప్పుకుంటారు?' అని ప్రశ్నించారు.

# కవిత టీఆర్ఎస్ పార్టీకి చిక్కులు

**పార్టీ గుర్తింపుపై ఈసీకి అభ్యంతరాలు**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' టీఆర్ఎస్ పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవు తున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆర్ఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే ఈసీఐకి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక కవిత పార్టీ పేరుపై భారత్ రాష్ట్ర సమితి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 'టిఆర్ఎస్ అనే పేరు తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను



'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతరులకు కేటాయించవద్దని ఈసీఐకి అధికారిక ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటనపై కూడా పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. టిఆర్ఎస్ పేరును కేటాయించడంపై దాదాపు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే 'క్ష్మిఖా' పేరుతో నమోదైన మరికొన్ని రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో రాజకీయ పార్టీ కూడా టిఆర్ఎస్ పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు కవిత ప్రతినిధుల బృందం కూడా ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. భారీ సంఖ్యలో అభ్యంతరాలు వ్యక్తమవుతుండటంతో కవిత కొత్త రాజకీయ పార్టీకి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా లేదా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# కామారెడ్డి జిల్లాలో మిస్సింగ్ కలకలం

**తల్లీ ముగ్గురు బిడ్డల అదశ్యం**

**గాలింపు చేపట్టిన పోలీస్ బృందాలు**

**బలగం టీవి, కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యమవడం తీవ్ర కలకలం రేపుతోంది. గాంధీనగర్‌లో తల్లితో పాటు ముగ్గురు పిల్లలు కనిపించకుండా పోయారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. తల్లి లయ(31), కొడుకు శివ(13), ఇద్దరు కుమార్తెలు బిందు(16), దివిజ(08) ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రెండు రోజుల క్రితం బయటకు వెళ్లిన నలుగురు ఇంటికి తిరిగి రాలేదు. వారి కోసం వెతికినా ఆచూకీ లేకపోవడంతో కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో బంధువులు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలు, ఫోన్ కాల్స్ వివరాలు పరిశీలిస్తున్నారు. నలుగురు ఒకేసారి అదృశ్యం కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వీరి మిస్సింగ్‌కు కుటుంబకలహాలే కారణమని తెలుస్తోంది. గాంధీనగర్‌కు చెందిన లయ అనే మహిళకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. పెళ్ళి-లళైనప్పటి నుంచి భార్యాభర్తల మధ్య వివాదాలు ఉన్నప్పటికీ ఈ మధ్య కాలంలో మరింత తీవ్రమైనట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇరు కుటుంబాల సభ్యులు పంచాయితీ నిర్వహించి.. ఇరువురూ కలిసుండేలా ఒప్పించారు. ఇందులో భాగంగా భార్యాభర్తలు, పిల్లలతో కలిసి గాంధీనగర్‌లో ఉంటున్నారు. మళ్లీ గొడవలు మొదటికి రావడంతో మనస్థాపం చెందిన లయ తన ముగ్గురు పిల్లలను తీసుకుని ఇంట్లో నుంచి బయటకు వెళ్లినట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం పిల్లలను తీసుకుని బయటకు వెళ్లిన లయ తిరిగి రాకపోవడంతో.. భర్త, బంధువులు కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ఏపీ మద్యం కేసులో ఈడీ దూకుడు

**రాజ్‌కసిరెడ్డి, కారుమూరిల అరెస్ట్**

**పలుచోట్ల ఈడీ ముమ్మర సోదాలు**

**బలగం టీవి, విజయవాడ**

ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడు పెంచింది. ఏపీ మద్యం స్కామ్‌లో కీలక సూత్రధారి రాజ్‌కెసిరెడ్డిని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో మరో నిందితుడు మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావును ఈడీ అరెస్ట్ చేసింది. హైదరాబాద్ ఫిలింనగర్‌లోని నివాసంలో కారుమూరిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. లిక్కర్ స్కామ్‌లో విచారణను వేగంతం చేసిన ఈడీ.. గురువారం ఉదయం హైదరాబాద్ నగరవ్యాప్తంగా పదిచోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఇందులో భాగంగా ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసి ఈడీ కార్యాలయానికి తరలించారు. అనంతరం మరో నిందితుడిగా ఉన్న కారుమూరిని అదుపులోకి తీసుకున్నారు. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో మరోసారి ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ కేసులో కీలక సూత్రధారి రాజ్ కెసిరెడ్డి ఇళ్లతోపాటు మరో ఆరుగురి నిందితుల ఇళ్లలో గురువారం ఉదయం నుంచి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, ఆయన బంధువు నరసింహారెడ్డి ఇల్లు, కార్యాలయాల్లోనూ దాడులు కొనసాగుతున్నాయి. ఏపీ మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్లు చేతులు మారాయన్న ఆరోపణలు ఉన్నాయి. హవాలా, మనీలాండరింగ్ ద్వారా నిధులు తరలించినట్లు ఈడీ గుర్తించింది. ఈ క్రమంలో నానక్‌రామ్‌గూడలోని నివాసంలో రాజ్‌కెసిరెడ్డిని ఈడీ అరెస్ట్ చేసింది. ఏపీలోని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇల్లు, కార్యాలయంలోనూ సోదాలు కొనసాగాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణ జరిపిన ఈడీ అధికారులు.. మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్‌ఏ) కింద అభియోగాలు మోపి, తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసులో 33 మందిని నిందితులుగా చేర్చారు. వైకాపా ప్రభుత్వ పెద్దల తరఫున మద్యం కుంభకోణంలో అన్నీ తానై వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డితో పాటు వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం సీఎంవో కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలతో పాటు ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ డి.వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్, ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ పూర్వపు డైరెక్టర్ సజ్జల శ్రీధర్‌రెడ్డి, మద్యం ముడుపుల వసూళ్లలో కీలకంగా వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డి తోడల్లుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి, వీరి అనుచరులు బూనేటి చాణక్య, టి.కిరణ్‌కుమార్‌రెడ్డి, సైఫ్ అహ్మద్‌తో పాటు మద్యం ముడుపుల సొత్తు రూటింగ్ కోసం

వినియోగించిన పలు డొల్ల సంస్థల యాజమాన్యాలను నిందితులుగా ఈడీ చేర్చింది. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద మద్యం కుంభకోణం కావటంతో పాటు సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి వసూలు చేసిన దాదాపు రూ.3,200 కోట్ల ముడుపులను కల్పిత, ఊహాజనిత కంపెనీల ద్వారా వివిధ దశల్లో రూటింగ్ చేసి అంతిమ లబ్దిదారుకు చేర్చినట్లు ప్రాథమికంగా గుర్తించిన ఈడీ.. దర్యాప్తులో మూలాలను వెలికితీస్తోంది.

# ప్రేమజంట కనిపిస్తే బెదిరించి దోపిడీ

**ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**బలగం టీవి, హన్మకొండ**

ఏకాంతంగా ఉన్న లవర్సే వారి టార్గెట్. ఎక్కడైనా ఒంటరిగా ప్రేమ జంట కనిపిస్తే చాలు దోపిడీలకు పాల్పడుతుంటారు. ప్రేమ జంటలను బెదిరించి దోపిడీకి పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. కాజీపేటకు చెందిన బౌరి పవన్ సింగ్, రవీందర్ సింగ్, సికిందర్ సింగ్ ముగ్గురు కలిసి ఈ నెల 7న ఉర్సు గుట్ట ప్రాంతంలో ఓ యువతి, యువకుడు బైక్‌పై వెళ్లడాన్ని గమనించారు. వారు ఏకాంతంగా గడుపుతుండా సెల్‌ఫోన్‌లో ఫొటోలు తీసి డబ్బులు ఇవ్వకుంటే మీ తల్లిదండ్రులకు చెబుతామని బెదిరించారు. తమ దగ్గర డబ్బులు లేవని బతిమాలిన వినకుండా సదరు జంటపై దాడికి పాల్పడి చేతికి ఉన్న బంగారు ఉంగరాలు, గొలుసులు లాక్కున్నారు. యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. కాగా, వారి వద్ద దోచుకున్న సొత్తును విక్రయించేందుకు వరంగల్ వెళ్లగా పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి బంగారు ఉంగరం, గొలుసులు, మూడు సెల్‌ఫోన్స్, బైక్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ స్వామి తెలిపారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా స్క్రాప్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు.

**స్క్రాప్ దుకాణాల నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.**

**చోరీకి సంబంధించిన సొత్తు కొనుగోలు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు.**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**

**బలగం టీవి, రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేరాల నియంత్రణ, చోరీ సొత్తు కొనుగోలు మరియు విక్రయాలను అరికట్టేడమే లక్ష్యంతో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని స్క్రాప్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈతనిఖీల్లో భాగంగా స్క్రాప్ దుకాణాల యజమానులు కొనుగోలు చేస్తున్న వస్తువులకు సంబంధించిన రికార్డులు, బిల్లులు, కొనుగోలుదారుల వివరాలను పరిశీలించి , అనుమానాస్పదంగా కనిపించే వస్తువులు, చోరీ సొత్తు కొనుగోలు చేయవద్దని, ప్రతి వస్తువుకు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ద్విచక్ర వాహనం, సర్వీస్ వైర్ కట్టలు, గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 10 మోటార్లు, 03 కాపర్ వైర్ బెండలు దొరుకగా, విటికి సంబంధించి సరైన ఆధారాలు,పత్రాలు సమర్పించలేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు. అనంతరం సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు.

ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...స్క్రాప్ దుకాణాల నిర్వాహకులు తప్పనిసరిగా కొనుగోలు, విక్రయాల రిజిస్టర్ నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువుల గురించి వెంటనే సమీప




పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా చోరీ సొత్తు కొనుగోలు, విక్రయాలకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలని కోరారు.



# కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికలు

**కాంగ్రెస్ పార్టీలో చేరిన మేడిపల్లి గ్రామ వార్డు సభ్యులు**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**బలగం టీవి, వేములవాడ**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన పలువరు వార్డు సభ్యులు కేతవేణి రాజేష్, దూజ్ రాకేష్, తునికి రాజు నాయకులు గడ్డ రాజశేఖర్, కుడుదుల వంశీ, రణవేనీ గంగారెడ్డి, చిపిరిశెట్టి గంగాశేఖర్, మెట్టు నాగరాజు, బుక్కి రాజశేఖర్ లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మదం వినోద్, మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి ,బొంగుని రాజా గౌడ్, మేదరి లాజర్ నరసయ్య , ఊరుమడ్ల నర్సయ్య,మార్గం నర్సారెడ్డి బలగం రాజేష్ తదితరులు ఉన్నారు

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లల ఫీజుల్లో రాయితీ కల్పించండి




**- జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి జిల్లా విద్యాశాఖ అధికారికి టీడబ్ల్యూజేఎఫ్ వినతి**

**- జర్నలిస్టుల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్న అధికారులు**

**బలగం టీవి, రాజన్న సిరిసిల్ల**

ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు 2026 - 27 సంవత్సరానికి సంబంధించిన ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టీజేఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కో కన్వీనర్ జి వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హెచ్ వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏసిజీఈ హెచ్ మాధవరావు, సీనియర్ సూపర్డెంట్లు శ్రీధర్ స్వామి, సురేష్ లకు వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా జిల్లా కో కన్వీనర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... భద్రాద్రి జిల్లాలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టుల పిల్లలకు ప్రతి విద్యా సంవత్సరం ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తున్నందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. ప్రస్తుతం జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. దాదాపు 80 శాతం జర్నలిస్టులు వేతనాలు లేక నెలవారీ ఆదాయం లేక తమ పిల్లలను చదివించుకోలేక, కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు ఫీజులు కట్టలేక పోతున్నారని కావున జర్నలిస్టుల పిల్లలకు ప్రతి సంవత్సరం లాగానే ఈ 2026-27 విద్యా సంవత్సరాల్లో ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరడం జరిగిందన్నారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక రాయితీ అమలు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రామిశెట్టి సైదయ్య, జిల్లా ఫెడరేషన్ సభ్యులు నేరెళ్లకుంట్ల సుధాకర్ రావు,వి రాజేందర్, పి రాధాకృష్ణ, పి లెనిన్ విజయ్ కుమార్, కుంజా వెంకటేష్, ఎస్ కే జాఫర్, తేజావత్ వెంకటేష్, రాచకొండ నాగేశ్వంరావు, ఎస్ డి రబ్బాని, వీరబోయిన రాంబాబు, ఏ శ్రీను, జె సంపత్, కే సంపత్, జి నాగరాజు పాల్గొన్నారు.

# నేటి నుంచే మహిళల టీ20 సమరం..



- తొలిపోరులో ఇంగ్లండ్, శ్రీలంక ఢీ!
- టైటిల్ లక్ష్యంగా బరిలోకి దిగుతున్న భారత జట్టు
- జూన్ 14న పాకిస్థాన్‌తో టీమిండియా మొదటి మ్యాచ్
- టోర్నీ ప్రారంభానికి ముందే 2 లక్షల టికెట్లు స్వాహా!
- జూలై 5న లార్డ్స్ వేదికగా మహా సంగ్రామం (ఫైనల్)

**బలగం టీవి, లండన్**

క్రికెట్ ప్రేమికులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్-2026 మహా సమరానికి కౌంట్‌డౌన్ ముగిసింది. ఇంగ్లండ్ వేదికగా శుక్రవారం (జూన్ 12) నుంచి ఈ మెగా టోర్నీ ఘనంగా ప్రారంభం కానుంది. లండన్‌లో జరిగే తొలి లీగ్ మ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు, ఆసియా కప్ విజేత శ్రీలంకతో తలపడనుంది. భారత కాలమానం ప్రకారం రాత్రి 11:00 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. టోర్నమెంట్‌లో భాగంగా గురువారం లండన్‌లో నిర్వహించిన అన్ని దేశాల కెప్టెన్ల ఫొటో షుట్, ప్రెస్ మీట్ కార్యక్రమం అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది.

**భారీ అంచనాలతో టీమిండియా:**

గతేడాది ఐసీసీ వన్డే ప్రపంచకప్‌ను ముద్దాడి సరికొత్త చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ సేన.. ఈసారి టీ20 ప్రపంచకప్‌ను కూడా చేజిక్కించుకోవాలనే పట్టుదలతో బరిలోకి దిగుతోంది. ఈ పొట్టి ఫార్మాట్ వరల్డ్ కప్‌పై భారత అభిమానుల్లో భారీ ఆశలు ఉన్నాయి. టీమిండియా తన తొలి హైవోల్టేజ్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జూన్ 14న బర్మింగ్‌హామ్ వేదికగా తలపడనుంది. టోర్నీ ప్రారంభానికి ముందే దాదాపు 2 లక్షల టికెట్లు అమ్ముడవడం చూస్తే ఈ మెగా ఈవెంట్‌పై ఏ స్థాయిలో క్రేజ్ ఉందో అర్థమవుతోంది.

**రెండు గ్రూపులుగా 12 జట్లు:**

ఈ ప్రపంచకప్‌లో మొత్తం 12 జట్లు తలపడుతుండగా, వాటిని రెండు గ్రూపులుగా విభజించారు. లీగ్ దశలో ప్రతి గ్రూప్‌లోని ఒక్కో జట్టు మిగిలిన ఐదు జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. లీగ్ దశ ముగిసేసరికి రెండు గ్రూపుల నుంచి టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి.

గ్రూప్-1: భారత్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్.

గ్రూప్-2: ఇంగ్లండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్, శ్రీలంక, ఐర్లాండ్, స్కాట్లాండ్.

**షెడ్యూల్ వివరాలు:**

జూన్ 12 నుంచి జూన్ 28 వరకు గ్రూప్ లీగ్ దశ పోటీలు సాగనున్నాయి. అనంతరం జూన్ 30, జూలై 2వ తేదీల్లో సెమీఫైనల్స్ నిర్వహిస్తారు. ఇక విశ్వవిజేత ఎవరో తేల్చే ప్రతిష్టాత్మక ఫైనల్ పోరు జూలై 5న లార్డ్స్ మైదానంలో జరగనుంది.

**మహిళల క్రికెట్ భవిష్యత్తుకు ఇదే నిదర్శనం:**

లండన్‌లో జరిగిన కెప్టెన్ల మీట్‌కు ఊహించని సంఖ్యలో అభిమానులు తరలిరావడంపై ఐసీసీ డైరెక్టర్, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డ్ చైర్మన్ రిచర్డ్ థామ్సన్ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. మహిళల క్రికెట్ రాబోయే రోజుల్లో ఎంత అద్భుతంగా ముందుకు సాగబోతుందో చెప్పడానికి లండన్ అభిమానుల ఆదరణే నిదర్శనమని ఆయన కొనియాడారు.

# ఇండియా ఏ పై అఫ్ఘానిస్థాన్ ఏ గెలుపు

**డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 4 పరుగుల తేడాతో విజయం**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

2026 ట్రై సిరీస్?లో యువ భారత్?కు షాక్ తగిలింది. దంబుల్లా వేదికగా జరిగిన రెండో మ్యాచ్?లో భారత్- ఏ?పై అఫ్గానిస్థాన్- ఏ డక్?వర్త్? లూయిస్ పద్ధతిలో? 4 పరుగుల తేడాతో నెగ్గింది. మ్యాచ్?కు వర్షం అంతరాయం కలిగించడంతో తొలుత ఆటను 49ఓవర్లకు కుదించారు. మొదట బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 349-9 భారీ ?స్కోర్ చేసింది. అనంతరం మరోసారి వర్షం ఆటకు అంతరాయం కలిగించింది. దీంతో అఫ్గాన్ టార్గెట్?ను 38 ఓవర్లలో 294గా నిర్ణయించారు. అయితే రెండో ఇన్నింగ్స్?లో అఫ్గాన్ 25.5 ఓవర్లకు 177-2 వద్ద ఉన్న సమయంలో మళ్లీ వర్షం కురిసి మళ్లీ ఆట ఆగిపోయింది. డక్?వర్త్ లూయిస్ ప్రకారం అప్పటికి అఫ్గాన్ నాలుగు పరుగుల ముందంజలో ఉంది. దీంతో డీఎల్?ఎస్ పద్ధతిలో అఫ్గాన్ ఏ విజయం సాధించింది. అఫ్గాన్ జట్టులో ఇమ్రాన్ మీర్ (75లి పరుగులు), బషీర్ షా (51లి పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో అర్షద్ ఖాన్, అనుకుల్ రాయ్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ 49 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 349 పరుగులు చేసింది. ప్రభ్?సిమ్రన్ సింగ్ (84 పరుగులు), రుతురాజ్ గైక్వాడ్ (66 పరుగులు), తిలక్ వర్మ (66 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. వైభవ్ సూర్యవంశీ (44 పరుగులు), సుయాన్ష్ షెగ్డే (40 పరుగులు) ఆకట్టుకున్నారు. అఫ్గాన్ బౌలర్లలో అబ్దుల్లా అహ్మద్జాయ్ 5 వికెట్లు, ఫర్మానుల్లా సఫీ 3, ఇమ్రాన్ మీర్ 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, ప్రస్తుత ట్రై సిరీస్?లో భారత్? ఏ కు ఇది తొలి ఓటమి. గత మ్యాచ్?లో శ్రీలంకతో నెగ్గిన తిలక్ సేన, ఈ మ్యాచ్?లో ఓడింది. తదుపరి మ్యాచ్? జూన్ 15న శ్రీలంకతో ఆడాల్సి ఉంటుంది. ఆ తర్వాత 17న అఫ్గాన్?తో తలపడాల్సి ఉంటుంది. అయితే ఈ సిరీస్?లో భారత్ ఫైనల్?కు చేరాలంటే ఈ రెండింటిలో కనీసం ఒక్కదాంట్లోనైనా నెగ్గాల్సిందే! తొలి మ్యాచ్?లో శ్రీలంకపై విఫలమైన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ఈ మ్యాచ్?లో చెలరేగిపోయాడు. తొలి నుంచే దూకుడు ప్రదర్శిస్తూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ



అదిరే ఆరంభం అందించాడు. అతడి దూకుడుకు భారత్ 7 ఓవర్లకు 74 పరుగులు చేసింది. అయితే 7.1 ఓవర్ వద్ద అబ్దుల్లా అహ్మద్జాయ్? బౌలింగ్?లో వైభవ్ ఔటయ్యాడు. దీంతో తొలి వికెట్?కు 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అతడు 22 బంతుల్లోనే 200 స్ట్రైక్ రేట్?తో 44 రన్స్ చేశాడు. ఆ తర్వాత ప్రియాంశ్ (8) విఫలమైనా, రుతురాజ్- తిలక్ అద్భుతంగా ఆడారు. చెరో హాఫ్ సెంచరీ బాదారు. చివర్లో సుయాన్ష్ మెరుపులు మెరిపించడంతో స్కోర్ 350కి చేరువగా వెళ్లింది.

# అక్టోబర్ 4 నుండి ఐసీసీ వన్డే ప్రపంచకప్



**2027 ప్రపంచకప్ షెడ్యూల్ విడుదల**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

క్రికెట్ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐసీసీ మెన్స్ వన్డే వరల్డ్ కప్ తాత్కాలిక షెడ్యూల్ వచ్చేసింది. అక్టోబర్ 4 నుండి నవంబర్ 21 ఈ మెగా టోర్నీ జరగనున్నట్టు తెలుస్తోంది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియాలలో ఈ మ్యాచ్‌లు జరగనున్నట్టు తెలుస్తోంది. గత నెలలో అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఐసీసీ బోర్డు మీటింగ్ ఈ తేదీలపై ఏకాభిప్రాయం కుదిరిందని.. జూలైలో ఎడిన్‌బర్గ్‌లో జరగబోయే ఐసీసీ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని నివేదికలు స్పష్టం చేశాయి.ఈ నివేదిక ప్రకారం..ఈ మెగా టోర్నీలోని మెజారిటీ మ్యాచ్‌లు దక్షిణాఫ్రికాలోనే జరగనున్నట్టు తెలుస్తోంది. ఈ టోర్నమెంట్ మొత్తంలో 54 మ్యాచ్‌ల జరగనుండగా అందులో సుమారు 41 మ్యాచ్‌లుకు దక్షిణాఫ్రికాలోని 8 స్టేడియాలు ఆతిత్యం ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఇక జింబాబ్వేలోని విక్టోరియా ఫాల్స్, హరారే స్పోర్ట్స్ క్లబ్, బులవాయోలోని క్వీన్స్ స్టేడియాల్లో 8 నుండి 10 మ్యాచ్‌లు జరగనుండగా మిగతా మూడు మ్యాచ్‌లు నమీబియాలో జరగనున్నాయి. అయితే ఇప్పటి వరకు టీ20 ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ, మహిళల టీ20 ప్రపంచ కప్‌లకు ఆతిథ్యం ఇచ్చిన సౌత్రాఫికా 2003 మూడు తర్వాత తొలిసారి మెన్స్ వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను నిర్వహించబోతుంది. అయితే ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను పాత పద్దతిలోనే నిర్వహించబోతుంది. గతంలో జరిగిన రెండు ఎడిషన్లలో కేవలం 10 జట్లే పాల్గొనగా.. తాజాగా 2027లో జరగబోయే మెన్స్ వరల్డ్ కప్‌లో మళ్లీ 14 జట్ల ఫార్మాట్‌ను తీసుకురాబోతున్నారు.. అంటే మొత్తం 14 జట్లను రెండు గ్రూప్‌లుగా డివైడ్ చేసి.. ప్రతి గ్రూప్ నుండి టాప్ 3 స్థానాల్లో నిలిచిన జట్లను సూపర్ సిక్స్‌కు ఎంపిక చేస్తారు. ఇక ఐసీసీ సభ్య దేశాలైన దక్షిణాఫ్రికా, జింబాబ్వేలు దీనికి నేరుగా అర్హత సాధించగా, నమీబియా మాత్రం క్వాలిఫికేషన్ మ్యాచ్ ఆడిన తర్వాత సూపర్ సిక్స్‌కు రావాల్సి ఉంటుంది.

# సచిన్ ఇచ్చిన ఆ చిన్న మెసేజ్ నా మైండ్‌ను రీసెట్ చేసింది

**టీమిండియా స్టార్ బ్యాటర్లు జెమిమా రోడ్రిగ్స్**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన చరిత్రాత్మక వన్డే ప్రపంచకప్ విజయం వెనుక ఉన్న కొన్ని ఆసక్తికరమైన రహస్యాలను టీమిండియా స్టార్ బ్యాటర్లు జెమిమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ తాజాగా వెల్లడించారు. గతేడాది నవీ ముంబై వేదికగా జరిగిన ప్రపంచకప్ సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై అద్భుత ఇన్నింగ్స్ ఆడిన తర్వాత.. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పంపిన ఒక టైమ్లీ మెసేజ్ తనను మైండ్ రీసెట్ చేసుకునేలా చేసిందని జెమిమా రోడ్రిగ్స్ పేర్కొంది.

ఆస్ట్రేలియాపై జెమిమా ఆడిన అజేయ 127 పరుగుల ఇన్నింగ్స్ భారత్‌ను తొలిసారి ప్రపంచకప్ ఫైనల్‌కు చేర్చడమే కాకుండా.. దేశవ్యాప్తంగా ఆమెపై ప్రశంసల జల్లు కురిపించింది. అయితే ఆ ఆనందంలో కొట్టుకుపోకుండా సచిన్ ఇచ్చిన సలహా తనను గ్రౌండెడ్‌గా ఉంచిందని ఆమె తెలిపింది. ఆనాటి జ్ఞాపకాలను జెమిమా గుర్తుచేసుకుంటూ.. "సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై భారీ ఇన్నింగ్స్ ఆడటం, వారిని ఓడించిన ఆనందంలో గత రెండు రోజులుగా నా చుట్టూ చాలా హడావుడి నడిచింది. ఆ సమయంలో సచిన్ సర్ నా కోచ్ ప్రశాంత్ శెట్టికి ఫోన్ చేసి, నాకు ఒక సందేశాన్ని చేరవేయమని చెప్పారు" అని తెలిపింది. సచిన్ పంపిన సందేశాన్ని వివరిస్తూ.. "అసలు పని ఇంకా పూర్తి కాలేదని సచిన్ సర్ నాకు గుర్తుచేశారు. మనం ఇంకా ఫైనల్ గెలవాల్సి ఉంది. ఆ సెమీస్ విజయాన్ని పక్కన పెట్టి, ఫైనల్లో మళ్లీ 'జీరో' నుండి ఇన్నింగ్స్ ప్రారంభించాలని ఆయన చెప్పారు. ఆ మెసేజ్ నా మైండ్‌ను రీసెట్ చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడింది" అని జెమిమా పేర్కొంది. గతంలో మనం ఏం చేశామనేది తర్వాతి మ్యాచ్‌లో మనల్ని గెలిపించదని, ప్రతి మ్యాచ్‌ను ఒక కొత్త ఆరంభంగా చూడాలని తాను అర్థం చేసుకున్నానని, ఆ దిగ్గజం ఇచ్చిన సలహా ఫైనల్‌కు ముందు తనకు ఎంతో స్పష్టతనిచ్చిందని జెమిమా జోడించింది. ఆస్ట్రేలియాను దాటుకుని ఫైనల్ చేరిన భారత్.. టైటిల్ పోరులో సౌతాఫ్రికాను ఓడించి సరికొత్త చరిత్ర సృష్టించింది. ఆ ఫైనల్ మ్యాచ్‌లో 87 పరుగులతో పాటు 2/36 వికెట్లు తీసి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్‌ను గెలిపించిన షెఫాలీ వర్మ.. ఫైనల్‌కు ముందు తన తండ్రి ఇచ్చిన మోటివేషన్ గురించి మాట్లాడింది. "ఫైనల్‌కు ముందు మాకు రెండు



రోజులు గ్యాప్ దొరికింది. ఆ సమయంలో మా నాన్న నాకు ఒక వాయిస్ నోట్ పంపారు. 'కష్టపడి ఆడు, మైదానంలో నీ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వు. షెఫాలీ వర్మ భారత్‌కు ప్రపంచకప్ అందించిందని చరిత్రలో లిఖించబడాలి' అని ఆ వాయిస్ నోట్‌లో చెప్పారు" అని షెఫాలీ తెలిపింది. ఆ వాయిస్ నోట్ తనలో మరింత కసిని రగిల్చిందని, కేవలం తన కోసమే కాకుండా తన తండ్రి కోసం, దేశం కోసం రాణించాలనే పట్టుదలతో మైదానంలో సర్వస్వం ఒడ్డి ఆడానని షెఫాలీ వివరించింది.



# ప్రపంచకప్‌లో ఫియర్‌లెస్ గేమ్ ఆడుతాం

**టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో ఫియర్‌లెస్ గేమ్ ఆడుతామని టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తెలిపింది. పాకిస్థాన్‌తో జరిగే తొలి మ్యాచ్ నుంచే ఫియర్‌లెస్ అప్రోచ్‌ను అనుసరిస్తామని స్పష్టం చేసింది. దాయాదీ పాకిస్థాన్‌తో ఆదివారం బర్మింగ్‌హామ్ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో హర్మన్‌సేన్ టీ20 ప్రపంచకప్ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. ఈ మెగా టోర్నీకి ముందు రెండు వామప్ మ్యాచ్‌లు ఆడిన భారత్ ఒకటి గెలిచి మరొకటి ఓడింది. ఇంగ్లండ్‌తో వామప్ మ్యాచ్ పరాజయం అనంతరం మీడియాతో మాట్లాడిన హర్మన్‌ప్రీత్ కౌర్.. ఈ మ్యాచ్‌లు మెగా టోర్నీ ప్రారంభానికి ముందు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చాయని తెలిపింది. 'ఈ రెండు ప్రాక్టీస్ గేమ్స్ మాకు మంచి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చాయి. ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ఓడిపోయినప్పటికీ.. రిచా ఘోష్ బ్యాటింగ్ మాకు పెద్ద సానుకూల అంశం. క్రీజులో నిలబడితే ఎప్పుడైనా మ్యాచ్‌ను మలుపు తిప్పగలమనే నమ్మకం మాకు కలిగింది. కీలకమైన భాగస్వామ్యాలను నెలకొల్పకపోవడంతోనే ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ఓటమిపాలయ్యాం. టీ20 క్రికెట్‌లో మిడిల్ ఓవర్లలో భాగస్వామ్యాలు చాలా కీలకం. అవి మాకు దక్కలేదు. కానీ రిచా అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. మెగా టోర్నీకి ముందు జట్టులోని ప్రతీ ప్లేయర్‌కు అవకాశాలు కల్పించడంపై మా మేనేజ్‌మెంట్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. అందరికి తగినన్ని అవకాశాలు వచ్చాయి. టోర్నీలో తొలి మ్యాచ్ నాటికే ఇక్కడి పరిస్థితులపై అవగాహన తెచ్చుకోవడం చాలా కీలకం.తొలి మ్యాచ్‌లోనే పాకిస్థాన్‌ను ఢీకొట్టబోతున్నాం. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఆసక్తిగా చూస్తారనడంలో సందేహం లేదు. బర్మింగ్‌హామ్ మైదానానికి కూడా పెద్ద ఎత్తున వస్తారని భావిస్తున్నా. ప్రేక్షకుల కోలాహలంతో స్టేడియం హోరెత్తిపోతుంది. మేం కూడా మ్యాచ్ కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నాం. నిర్భయంగా ఆడేందుకు ప్రయత్నిస్తాం. దూకుడును కొనసాగించి విజయం సాధిస్తాం.'అని హర్మన్ ప్రీత్ కౌర్ తెలిపింది.పాకిస్థాన్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ జట్లతో భారత్ గ్రూప్-ఏలో ఉంది. మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్ ఇప్పటి వరకు టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్ చేరుకున్నప్పటికీ ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైంది. తాజా ఎడిషన్ అతిపెద్ద టోర్నీగా నిలవనుంది. ఇందులో తొలిసారిగా 12 జట్లు పోటీపడుతున్నాయి.ఆతిథ్య దేశం ఇంగ్లండ్‌తో పాటు, భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, శ్రీలంక, వెస్టిండీస్, న్యూజిలాండ్ జట్లు నేరుగా అర్హత సాధించాయి. బంగ్లాదేశ్, స్కాట్లాండ్, ఐర్లాండ్, నెదర్లాండ్స్ జట్లు క్వాలిఫయర్ల ద్వారా ఈ టోర్నీకి ఎంపికయ్యాయి. ఈ టోర్నీలో మొత్తం 33 మ్యాచ్‌లు ఏడు వేదికల్లో జరగనున్నాయి. జూన్ 30, జూలై 2న సెమీ-ఫైనల్స్, జూలై 5న లార్డ్స్‌లో ఫైనల్ జరగనుంది.



# ఆసియా గేమ్స్‌కు రంగం సిద్ధం..

**బలగం టీవి, న్యూఢిల్లీ**

ఆసియా క్రీడలు 2026 వేదికగా మరోసారి భారత్, పాకిస్తాన్ మధ్య క్రికెట్ సమరానికి తెరలేవనుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నీ కోసం పాకిస్తాన్ క్రికెట్ బోర్డు సరికొత్త యువ జట్టును ప్రకటించింది. సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతినిస్తూ సాహిబ్జాదా ఫర్హాన్ సారథ్యంలో ఎంపిక చేసిన ఈ యువ జట్టులో భారత్‌కు ముప్పుగా మారే ముగ్గురు ప్రమాదకర ఆటగాళ్లు ఉన్నారు.భారత బౌలర్లకు మొదటి సవాల్ విసిరే ఆటగాడు పాకిస్తాన్ సరికొత్త కెప్టెన్ సాహిబ్జాదా ఫర్హాన్. ఈ ఓపెనింగ్ బ్యాటర్ ప్రస్తుత ఏడాదిలో అత్యద్భుతమైన ఫామ్‌లో కొనసాగుతున్నాడు. గత పొట్టి ప్రపంచకప్‌లో పాకిస్తాన్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచిన ఫర్హాన్‌కు, భారత జట్టుపై అద్భుతమైన రికార్డు ఉంది. భారత్‌తో జరిగిన గత నాలుగు మ్యాచ్‌లలో ఇతడు దాదాపు 39 సగటుతో 155 పరుగులు సాధించాడు. ముఖ్యంగా ఆసియా కప్ 2025లో గ్రూప్ దశ నుంచి ఫైనల్ వరకు వరుసగా 40, 58, 57 పరుగులతో భారత బౌలింగ్‌ను చీల్చిచెండాడాడు. ప్రస్తుత సంవత్సరంలో కేవలం 11 మ్యాచ్‌లలోనే దాదాపు 50 సగటుతో, 155 పైగా స్ట్రైక్ రేట్‌తో 448 పరుగులు చేసి భీకరమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే వేగంగా పరుగులు రాబట్టే ఇతడిని త్వరగా అవుట్ చేయడం భారత జట్టుకు ఎంతో కీలకం.పాకిస్తాన్ బౌలింగ్ విభాగంలో భారత్‌ను విపరీతంగా కలవరపెట్టే మరో పేరు సుఫియాన్ ముఖీమ్. ఈ 24 ఏళ్ల ఎడమచేతి రిస్ట్ స్పిన్నర్ తన విభిన్నమైన బౌలింగ్ శైలితో బ్యాటర్లను తికమక పెట్టడంలో దిట్ట. ఇతడి బౌలింగ్‌లో గూగ్లీలను, వైవిధ్యాలను కనిపెట్టడం ఏమాత్రం సులువు కాదు. ముఖ్యంగా ఇన్నింగ్స్ మధ్య ఓవర్లలో తిలక్ వర్మ, శ్రేయస్ అయ్యర్ వంటి భారత మిడిలార్డర్ బ్యాటర్లు ఈ స్పిన్నర్ పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఇటీవల ముగిసిన పాకిస్తాన్ సూపర్ లీగ్ (గూూ 2026) టోర్నీలో కేవలం 11 ఇన్నింగ్స్‌ల్లోనే 22 వికెట్లు పడగొట్టి ఇతడు సంచలనం సృష్టించాడు. కేవలం 7.20 ఎకానమీతో పరుగులు నియంత్రిస్తూ వికెట్లు తీయడం ఇతని ప్రత్యేకత. కేవలం 21 ఏళ్ల వయసులోనే పాకిస్తాన్ క్రికెట్‌లో అత్యంత ప్రభావవంతమైన ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు అరాఫత్ మిన్హాస్. ఎడమచేతి వాటం బ్యాటింగ్‌తో ఇన్నింగ్స్‌ను చక్కదిద్దడంతో పాటు అవసరమైనప్పుడు వేగంగా పరుగులు సాధించగల సామర్థ్యం ఇతని సొంతం. అలాగే బంతితోనూ ఎడమచేతి స్పిన్‌తో పరుగులను అడ్డుకోగలడు. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో కేవలం 3 ఇన్నింగ్స్‌ల్లోనే 7 వికెట్లు పడగొట్టి కంగారూలను కట్టడి చేశాడు. ఆ సిరీస్‌లోని ఒక మ్యాచ్‌లో 32 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు తీసి తన కెరీర్ బెస్ట్ ప్రదర్శన నమోదు చేశాడు. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ రాణించగల ఇతని బహుముఖ ప్రజ్ఞ భారత జట్టుకు ఖచ్చితంగా ముప్పే.



# టీ20 శైలిలో ఆడిన వైభవ్

**బలగం టీవి, న్యూఢిల్లీ**

భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపై అధిక అంచనాలు పెట్టుకోవద్దని హెచ్చరించారు. వైభవ్ లాంటి ప్రతిభావంతుడైన యువ క్రికెటర్‌ను తనదైన శైలిలో ఎదగనివ్వాలని సౌరవ్ అన్నారు. అయితే, వైభవ్ రోజూ తనపై తానే అంచనాలను పెంచుకుంటున్నాడు. ప్రస్తుతం జాతీయ జట్టులో ఉన్న వైభవ్, ఇండియా 'ఎ' జట్టు తరఫున ఆడినప్పటి నుంచి మంచి ఫామ్‌లో ఉన్నాడు.అద్భుతమైన, ఆశాజనకమైన ఆరంభం లభించినప్పటికీ, యువ బ్యాటింగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఈరోజు ఇండియా 'ఎ' తరపున తన తొలి అర్ధశతకాన్ని సాధించలేకపోయాడు. గురువారం దంబుల్లాలో ఆఫ్ఘనిస్తాన్ 'ఎ'తో జరిగిన ఇండియా 'ఎ' రెండవ లీగ్ మ్యాచ్‌లో, సూర్యవంశీ 44 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. అంతకుముందు వరుస బౌండరీలతో మెరిసిన వైభవ్, అర్ధశతకం సాధించలేకపోయాడు.టాస్ ఓడిపోయి బ్యాటింగ్ ఎంచుకున్న భారత ఆటగాళ్లు ప్రభసిమ్రన్ సింగ్, వైభవ్ ఆరంభం నుంచే ఆఫ్ఘన్ బౌలర్లను దండించారు. వైభవ్ 22 బంతుల్లో 9 ఫోర్ల సహాయంతో 44 పరుగులు చేశాడు. అతను అర్ధశతకానికి 6 పరుగుల దూరంలో అవుటయ్యాడు. కానీ, 15 ఏళ్ల బ్యాట్స్‌మెన్ వైభవ్ బ్యాటింగ్ శైలి అందరి దృష్టిని ఆకర్షించింది.వైభవ్ సూర్యవంశీ ఆడిన తీరు చూస్తే, అతను ఒక వన్డే మ్యాచ్‌ను టీ20 మ్యాచ్‌గా మార్చేశాడు. అతను వరుసగా రెండు బౌండరీలతో జట్టుకు బలమైన ఆరంభాన్ని అందించాడు. అంతకుముందు, శ్రీలంక 'ఎ' జట్టుపై వైభవ్ కేవలం 14 పరుగులకే ఔటయ్యాడు, కానీ ఆఫ్ఘనిస్తాన్ 'ఎ' జట్టుపై అతను అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని నిరూపించుకున్నాడు.గత సంవత్సరం, వైభవ్ ఇంగ్లాండ్ అండర్-19 జట్టుపై కేవలం 52 బంతుల్లోనే సెంచరీ సాధించి వన్డే క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును నెలకొల్పాడు. ఆ సమయంలో ఆ రికార్డు గురించి తనకు తెలియదని చెప్పినప్పటికీ, వైభవ్ ఇలా అన్నాడు, "తదుపరి మ్యాచ్‌లో, పూర్తి 50 ఓవర్లు ఆడి 200 పరుగులు చేయడానికి ప్రయత్నిస్తాను. నేను ఎంత ఎక్కువ పరుగులు చేస్తే, జట్టుకు అంత ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది." నేటి మ్యాచ్‌లో, ఆఫ్ఘనిస్తాన్ ఆఫ్-సైడ్ ఫీల్డర్లు చాలా పటిష్టంగా ఉన్నా, బౌండరీ వద్ద స్వీపర్ కవర్ కీపర్ ఉన్నా, సూర్యవంశీ తాను క్రీజులో ఉన్న 22 బంతుల సమయంలో అసాధారణమైనదేమీ చేయడానికి ప్రయత్నించలేదు. దానికి బదులుగా, అతను బంతి తన వద్దకు వచ్చే వరకు వేచి ఉండి, ఆలస్యంగా ఆడాడు. దీనివల్ల అతను ఆఫ్-సైడ్‌లోని ఖాళీలోకి బంతిని సులభంగా పంపగలిగాడు. వైభవ్‌ను అవుటయ్యేలా చేసిన బంతి ఆఫ్ స్టంప్‌కు బయటగా వచ్చిన బౌన్సర్ అని గమనించాలి. మరోసారి, ఆఫ్ స్టంప్‌కు బయటగా వచ్చిన బౌన్సర్‌కే వైభవ్ అవుటయ్యాడు. ఇన్నింగ్స్‌లోని ఏడవ ఓవర్‌లో అతను చేసిన మరో పొరపాటు అతనికి భారీ మూల్యం చెల్లించేలా చేసింది.




## భారతీరాజా మృతికి మోడీ సంతాపం

**బలగం టీవీ, హైదరాబాద్**

ప్రముఖ చలనచిత్ర దర్శకుడు భారతీరాజా మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. భారతీయ సినిమా రంగంలో, ముఖ్యంగా తమిళ చిత్ర పరిశ్రమలో ఆయన ఒక దిగ్గజమని, తన అద్భుతమైన సృజనాత్మకతతో తమిళ సినిమా గమనాన్నే మార్చేశారని ప్రధాని కొనియాడారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో సంతాప సందేశాన్ని పంచుకున్నారు. భారతీరాజా గ్రామీణ జీవనాన్ని, పల్లెటూరి వాతావరణాన్ని వెండితెరపై ఆవిష్కరించిన తీరు అద్భుతమని, అది ఎప్పటికీ ప్రశంసనీయంగా నిలిచిపోతుందని మోదీ పేర్కొన్నారు. ఈ కష్టసమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఓం శాంతి అంటూ ప్రధాని నివాళులర్పించారు.

## మీరే నా సర్వస్వం..సర్

### భారతీరాజాను తలచుకుంటూ రాధిక ఉద్వేగం



**బలగం టీవీ, హైదరాబాద్**

దిగ్గజ దర్శకుడు భారతీరాజా తో నటి రాధికకు విడదీయరాని అనుబంధం ఉంది. భారతీరాజాను తన గురువుగా భావించే రాధిక సందర్భం వచ్చినప్పుడల్లా ఆయనపై ఉన్న అభిమానాన్ని వెల్లడిస్తూనే ఉంటారు. ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నానంటూ తాజాగా వరుస పోస్ట్‌లు పెట్టారు. ఆయనతో దిగిన ఫొటోలను పంచుకున్నారు. 'మీరే నా సర్వస్వం..' అని రాసుకొచ్చారు. ఆయన లేరని తెలిసి తన హృదయం ముక్కలైందన్నారు. నన్ను తీర్చిదిద్దిన వ్యక్తులు ఇద్దరు. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే కారణం వాళ్లే. ఒకరు నా తల్లి, మరొకరు నా గురువు భారతీరాజా. ఒక్క ఏడాదిలోనే వీళ్లిద్దరినీ నేను కోల్పోయాను. ఈ వేదనను మాటల్లో వివరించలేకపోతున్నాను. ఏం చెప్పాలో కూడా అర్థం కావడం లేదు. హృదయం బరువెక్కింది. నా బాధను అర్థం చేసుకుని, నాతో పాటు నిలబడి, అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ నేను తలవంచి నమస్కరిస్తున్నాను. వారి జ్ఞాపకాలు, వారు నాకు నేర్పిన జీవిత పాఠాలు నాతో ప్రయాణిస్తూనే ఉంటాయని రాసుకొచ్చారు. ఇక సినీ వేడుకల్లో భారతీరాజా అంటే తనకు ఎంత ఇష్టమో చెప్పిన వీడియోను ఆమె పంచుకున్నారు. 'భారతీరాజా సర్.. మీరే నా సర్వసం. మీ ఆత్మకు శాంతి చేకూరాలి' అని క్యాప్షన్ పెట్టారు. రాధికను ఇండస్ట్రీకి పరిచయం చేసింది భారతీరాజానే. 1977లో వచ్చిన తమిళ మూవీ '16 వయథినిలే'తో దర్శకుడిగా మారిన ఆయన తన రెండో సినిమా 'కిళక్కే పొగమ్ రైల్'తో రాధికను నటిగా కోలీవుడ్‌కు పరిచయం చేశారు. ఆ సినిమా హిట్ కావడంతో ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. ఆమెను స్టార్ హీరోయిన్‌గా తీర్చిదిద్దిన గురువుగా భారతీరాజాపై రాధికకు అపారమైన గౌరవం ఉంది. ఆయన కూడా తన విజయాల్లో రాధిక భాగమని ఎప్పుడూ చెప్పేవారు. ఇటీవల కూడా రాధిక ఆయన్ని కలవగా.. ఆమె నటించిన 'తాయ్‌కిళవి'కి నేషనల్ అవార్డు వస్తుందని ప్రోత్సహించారు. 'వస్తే మీ పాదాల దగ్గర పెడతాను' అని ఆమె తన గురువుపై ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం రాధిక షేర్ చేసిన పోస్ట్‌లు వైరల్ అవుతున్నాయి.




## దురంధర్ బాగా నచ్చింది: పవన్ కళ్యాణ్

**బలగం టీవీ, హైదరాబాద్**

ఈ మధ్య కాలంలో ఇండస్ట్రీలో సూపర్ హిట్ అందుకున్న చిత్రం 'ధురంధర్'పై ఇప్పటికే సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపించగా.. తాజాగా దీని ఫ్యాన్స్ లిస్ట్‌లో అగ్ర కథానాయకుడు పవన్ చేరారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన 'ధురంధర్', 'బారాముల్లా' చిత్రాల గురించి మాట్లాడారు. 'ధురంధర్' మొదటి భాగం తనకు నచ్చిందని పవన్ చెప్పారు. కథను చాలా ధైర్యంగా చూపించారని అన్నారు. దర్శకుడు ఇలాంటి గొప్ప కథను తెరకెక్కించిన విధానం ఆకట్టుకుందన్నారు. ముఖ్యంగా మేకింగ్ స్టైల్ బాగుందని ప్రశంసించారు. తాను బిజీగా ఉండడం వల్ల 'ధురంధర్ 2' చూడలేకపోయినట్లు వెల్లడించారు. ఇక తనకు హారర్ జానర్ సినిమాలంటే ఇష్టమని తెలిపిన పవన్ 'బారాముల్లా' గురించి ప్రస్తావించారు. 1980ల చివర్లో తాను షూటింగ్‌ల కోసం శ్రీనగర్ వెళ్లిన రోజులను గుర్తుచేసుకున్నారు. 'నాకు హారర్ సినిమాలు చూడడం అంటే ఆసక్తి. అవి మన మనసును కథలో పూర్తిగా లీనం చేస్తాయి. నాకు నిద్ర రానప్పుడు ఏదైనా హారర్ సినిమా చూస్తాను. కశ్మీర్ నేపథ్యంలో తెరకెక్కిన 'బారాముల్లా' నాకు పాత జ్ఞాపకాలను గుర్తుచేసింది. నేను 1987-1989లో షూటింగ్‌ల కోసం కశ్మీర్ వెళ్తుండేవాడిని. అప్పుడే అక్కడ గందరగోళాన్ని స్వయంగా చూశాను. కశ్మీరీ పండిట్లు పడిన బాధలను గమనించాను. ఎవరైనా గెట్‌అవుట్.. ఇక్కడినుంచి వెళ్లిపోండి అంటే నాకు నచ్చదు. దాన్ని భరించడం చాలా కష్టం. బహుశా 'బారాముల్లా'లో ఉన్న ఆ భావోద్వేగమే నాకు సినిమా నచ్చేలా చేసిందేమో' అని చెప్పారు.




## మరో లవ్ స్టోరీ దివానా

**బలగం టీవీ, హైదరాబాద్**

హర్షిత్, స్నేహ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'దీవాన' శ్రీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈసినిమా జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'చచ్చేంత ప్రేమ లేకపోతే అది లవ్వే కాదు..', 'ఎంతగొప్ప లవ్‌స్టోరీ అయినా..వన్‌సైడ్ లవ్‌తోనే మొదలవుతుంది' అనే డైలాగులు యూత్‌కు కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి.

## క్రేజీ కాంబోపై కోలీవుడ్‌లో జోరుగా ప్రచారం

### త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం

**బలగం టీవీ, హైదరాబాద్**

'కరుప్పు' చిత్ర విజయంతో తమిళ అగ్ర హీరో సూర్య మంచి జోష్‌లో ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళు సాధించిన ఈ చిత్రం సూర్య కెరీర్‌లోనే అతిపెద్ద విజయంగా నిలిచింది. ఈ విజయోత్సాహంలో వరుస ప్రాజెక్టులతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం సూర్య 46వ చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్' విడుదలకు సిద్ధమవుతోంది. ఆగస్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అనంతరం దర్శకుడు జీతూ మాధవన్‌తో తన 47వ చిత్రాన్ని చేయనున్నారు. అలాగే 'జై భీమ్' ఫేమ్ టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలో 48వ సినిమా తెరకెక్కనుంది. ఇక ప్రముఖ దర్శకుడు పా. రంజిత్‌తో 49వ సినిమా చేయనున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో సూర్య ప్రతిష్టాత్మక 50వ సినిమాపై ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి. టాలీవుడ్ విజయవంతమైన దర్శకుడు అనిల్ రావిపూడితో సూర్య తన 50వ చిత్రాన్ని చేయనున్నట్లు సినీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ఈ క్రేజీ కాంబినేషన్‌కు సంబంధించిన చర్చలు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం.

## ఇరుముడితో అదృష్టం వెతుక్కుంటున్న భవానీ శంకర్

**బలగం టీవీ, హైదరాబాద్**



న్యూస్ ప్రజెంటర్ నుండి హీరోయిన్‌గా ఛేంజైన చెన్నై పొన్ను ప్రియా భవానీ శంకర్ అనతికాలంలోనే యాక్ట్రెస్‌గా ఐడెంటిటీని దక్కించుకుంది. సపోర్టింగ్ రోల్స్ చేసుకుంటూ.. సెల్ఫ్ మేడ్ హీరోయిన్‌గా మేకోవర్ అయ్యింది. కోలీవుడ్‌లో ప్రూవ్ చేసుకున్న ఈ బ్యూటీ.. టాలీవుడ్‌లో మాత్రం సక్సెస్ కోసం స్ట్రగుల్ ఫేస్ చేస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు చేసిన త్రీ మూవీస్ ప్లాప్సే. సంతోష్ శోభన్ హీరోగా తెరకెక్కిన కళ్యాణం కమనీయంతో టాలీవుడ్ తెరంగేట్రం చేసింది ప్రియా భవానీ శంకర్. కానీ ఈ సినిమా వచ్చి పోయిన విషయం తెలియదు ఆడియన్స్‌కు. కానీ దూత వెబ్ సిరీతో చేరువైంది. ఇందులో నాగ చైతన్య భార్యగా కరెప్టెడ్ జర్నలిస్ట్‌గా నటించింది. ఈ సిరీస్.. గోపీచంద్‌తో భీమ, సత్య దేవ్ జీబ్రాలో నటించే తెచ్చిపెట్టింది కానీ, ఈరెండు బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడటంతో టీటౌన్‌లో అవకాశాలు తగ్గాయి. కోలీవుడ్ ఆఫర్స్‌తో కాలం నెట్టుకొస్తున్న ప్రియాకు.. మరొక ఛాన్స్ ఇస్తోంది టాలీవుడ్ . శివ నిర్వాణ- రవితేజ కాంబోలో తెరకెక్కుతోన్న ఇరుముడిలో నటిస్తోంది. రవితేజకు భార్యగా కావేరి పాత్రలో కనిపించబోతుంది. ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఫిల్మ్. షూటింగ్ కంప్లీట్ కావడంతో సెట్స్‌లోని పిక్స్ సోషల్ మీడియాలో పంచుకుంది ప్రియ. అలాగే దూత సీక్వెల్‌లోనూ కంటిన్యూ కాబోతుంది. రీసెంట్లీ ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కింది. ప్రియా ఎక్స్మి-లాప్స్ పట్టించుకోకుండా టాలీవుడ్ ఆఫర్స్ ఇస్తోంది.. మరీ మేడమ్ వాటిని సద్వినియోగం చేసుకుంటుందో లేదో.

## సింగీతం.. దర్శక భీష్మాచార్యులు






### సింగ్ గీతం విజయం సాధించాలన్న చిరంజీవి

**బలగం టీవీ, హైదరాబాద్**

తెలుగు సినిమా పరిశ్రమకు సింగీతం శ్రీనివాసరావు భీష్మాచార్యుడని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. 94 ఏళ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు ప్రయోగాత్మకంగా తెరకెక్కించిన చిత్రం 'సింగ్ గీతం' . నాగ్ అశ్విన్ నిర్మాతగా వ్యవహరించారు. జూన్ 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు శుభాకాంక్షలు చెబుతూ చిరంజీవి పోస్ట్ పెట్టారు. సింగీతం శ్రీనివాసరావు.. తెలుగు సినిమా పరిశ్రమకు ఆస్తి, ఒక నిధి. దర్శకుడిగా ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించడమే కాకుండా, ఎంతోమంది కళాకారులకు అవకాశాలు కల్పించి వారి జీవితాలకు మార్గదర్శకుడయ్యారు. అలాంటి మహోన్నత వ్యక్తి దర్శకత్వంలో రూపొందిన 'సింగ్ గీతం' ఈనెల 12న విడుదల కానుంది. ఇది ఇండియన్ సినిమాలో మరొక మైలురాయిగా నిలవాలని, పెద్ద విజయం సాధించాలని నేను మనస్ఫూర్తిగా

కోరుకుంటున్నాను. అలాగే ఇలాంటి పెద్దలను గౌరవిస్తూ, వారి అనుభవాన్ని కొత్తతరానికి అందించే ఆలోచనతో ఈ చిత్రాన్ని నిర్మించిన నిర్మాత నాగ్ అశ్విన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఒకవైపు ఆనాటితరానికి ప్రతినిధిగా నిలిచిన సింగీతం మరోవైపు ఈతరం ఆలోచనలను ప్రతిబింబించే నాగ్ అశ్విన్.. వీరి కాంబో ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. అలాగే ఈ చిత్రానికి, నాకెంతో ఇష్టమైన దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించడం మరింత ఉత్సాహాన్ని కలగజేస్తుంది' అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇందులోభాగమైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అయాన్, అహల్య, శాలిని ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రం 'సింగ్‌గీతం'. ఇది ఓ గ్రామంలోని ప్రజలకు ఎదురైన వింత సమస్య చుట్టూ తిరిగే కథ. కొన్ని అనూహ్య పరిణామాల తర్వాత ఆ ఊరి వాసుల సాధారణ మాటలన్నీ పాటలుగా మారిపోతాయి. ఈ నేపథ్యంలో ఆ గ్రామస్థుల గందరగోళాన్ని.. తమ వింత పరిస్థితికి సమాధానం వెతికే ప్రయత్నాల్ని ఇందులో వినోదాత్మకంగా ఆవిష్కరించారు. ఇలాంటి సీనియర్ దర్శకులను గౌరవిస్తూ, వారి అపారమైన అనుభవాన్ని కొత్త తరానికి అందించాలనే అద్భుతమైన ఆలోచనతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్ నిర్మాత నాగ్ అశ్విన్‌ను చిరంజీవి ప్రత్యేకంగా అభినందించారు.

## బాలయ్య కొత్త చిత్రం..ఎన్‌బీకే 111 టీజర్



**బలగం టీవీ, హైదరాబాద్**

గాడ్ ఆఫ్ మాసెస్.. ఈ ట్యాగ్ కి అర్హత ఉన్న ఏకైక టాలీవుడ్ నటుడు నందమూరి నటసింహం బాలకృష్ణ మాత్రమే. అసలు మాస్ అంటే బాలయ్య.. బాలయ్య అంటే మాస్. టాలీవుడ్ మాస్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ బాలయ్య. దాదాపు మూడు దశాబ్దాల క్రితమే మాస్ సినిమా అంటే ఎలా ఉంటుందో.. ముద్దుల మావయ్యతో మాస్ హిట్ అందుకున్న బాలయ్య, లారీ డ్రైవర్ తో మాస్ కి పూనకాలు తెప్పించి సమరసింహారెడ్డితో ట్రెండ్ సెట్టర్ మారి గాడ్ ఆఫ్ మాస్ గా మారారు. అప్పటి నుంచి బాలయ్యలోని మాస్ హీరో ఆడియెన్స్‌ను అలరిస్తునే ఉన్నాడు. దర్శకులు బాలయ్య కోసం రాసుకున్న మాస్ కథలు ఎన్నెన్నో. అయితే కొందరు హీరోలకు మాస్ అంటే ఒక లిమిట్ ఉంటుంది. మాస్ సినిమాలు ఇక చాలు బాబు అనేలా ఉంటుంది. కానీ బాలయ్య విషయంలో అలా కాదు. ఇంతకంటే మాస్ ఏం చూపిస్తారులే అనుకునేలోపే.. మాస్ కా బాప్ లాంటి సినిమా చేయడం బాలయ్య స్టైల్. సింహా, లెజెండ్, అఖండ లాంటి సినిమాల్లో బాలయ్యలోని కొత్త మాస్ హీరోని చూపించాడు బోయపాటి. మరి ఇంతకంటే మాస్ ఇంకేం ఉంటుంది అనుకుంటే.. వీరసింహారెడ్డిలో బాలయ్య చేసిన మాస్ తాండవానికి థియేటర్లు దద్దరిల్లిపోయాయి. ఇక డాకు మహారాజ్ అయితే నెక్స్ట్ లెవల్ ఆఫ్ మాస్ మూవీ అని చెప్పడంలో ఎలాంటి డౌట్స్ అక్కర్లేదు. డికేడ్ బెస్ట్ ఇంటర్వెల్ బ్యాంగ్ అంటే ఇప్పటికి దాకు మహారాజ్ అనే చెప్పాలి. ఇక బాలయ్య వింటేజ్ మాస్ మొత్తం చూపించారులే అనుకునే టైమ్ లో బాలయ్య మాస్ దాహం మాత్రం ఇప్పట్లో తీరేది కాదని సరికొత్త మాస్ ని పరిచయం చేసాడు దర్శకుడు గోపిచంద్ మలినేని. లేటెస్ట్‌గా వచ్చిన ఎన్బీకె 111 టీజర్ చూస్తే.. ఈ విషయం అర్థమవుతుంది. ఈసారి వింటేజ్ బాలయ్యను కాకుండా.. న్యూ ఏజ్ బాలయ్యను చూపించాడు. ఈ టీజర్ చూస్తే.. స్టైలిష్ లుక్‌తో బాలకృష్ణ మాస్‌ను 'జెన్-జీ' ట్రెండ్‌కు తగ్గట్టుగా ప్రెజెంట్ చేయబోతున్నాడు గోపీచంద్. దానికి తోడు.. బాలయ్య అంటే ఊగిపోయే తమన్, మరోసారి తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో పూనకాలు తెప్పించాడు. ఏదేమైనా.. గాడ్ ఆఫ్ మాసెస్ అంటే ఆ మాత్రం ఉంటది మరి!

## లియోనెల్ మెస్సీ పాస్‌పోర్ట్ డేటా లీక్

**బలగం టీవీ, హైదరాబాద్**



ప్రపంచంలో అత్యధిక ఆదరణ కలిగిన క్రీడల్లో ఫుట్‌బాల్ ముందు వరుసలో ఉంటుంది. మ్యాచ్‌లను చూసేందుకు కోట్లాది మంది. మరి అలాంటి ఫుట్‌బాల్ సంగ్రామం జూన్ 11 నుంచి ప్రారంభం కానుంది. అమెరికా, కెనడా, మెక్సికో సంయుక్తంగా ఈ ప్రపంచ కప్‌కు ఆతిథ్యం ఇస్తున్నాయి. కానీ, ఈ టోర్నీ ప్రారంభానికి ముందు అనేక వివాదాల్లో ఇరుక్కొంటోంది. తాజాగా, ప్రపంచ దిగ్గజ ఆటగాడు లియోనెల్ మెస్సీ, ఆయన సహచరుల పాస్‌పోర్ట్ డేటా ఇప్పుడు లీకయ్యింది. మరో 24 గంటల్లో ప్రారంభం కానున్న ఫీఫా ప్రపంచ కప్ 2026ను వరుస వివాదాలు వెంటాడుతున్నాయి. తాజాగా, లియోనెల్ మెస్సీతో పాటు ఆయన అర్జెంటీనా సహచరుల పాస్‌పోర్ట్ డేటా లీక్ అయ్యింది. మంగళవారం ఐస్‌లాండ్‌తో జరిగిన ప్రపంచ కప్‌కు ముందు వార్మప్ మ్యాచ్ కోసం అర్జెంటీనా జట్టులోని లియోనెల్ మెస్సీతో సహా ప్రతి ఆటగాడి పాస్‌పోర్ట్ వివరాలు, ఒక భద్రతా లోపం కారణంగా లీక్ అయ్యాయని రాయిటర్స్ వార్తా సంస్థ ఒక నివేదికలో పేర్కొంది. అధికారిక జట్టు జాబితాలో ఉన్న పాస్‌పోర్ట్ నంబర్లు, మీడియా, ప్రజలకు విడుదల చేసే ముందు వాటిని బ్లర్ చేయాల్సి ఉంది. కానీ అలబామాలోని జోర్డాన్-హేర్ స్టేడియంలో వాటిని ఎటువంటి మార్పులు చేయకుండానే విడుదల చేశారు. కానీ, ఐస్‌లాండ్ ఆటగాళ్లు తమ పాస్‌పోర్ట్ వివరాలను సమర్పించకపోవడంతో అవి బయటకు రాలేదు. దీనిపై స్పందించాల్సింగా అర్జెంటీనా ఫుట్‌బాల్ ఫెడరేషన్, ఫీఫాను రాయిటర్స్ సంప్రదించింది. ఫిఫా ప్రపంచకప్‌ను చుట్టుముట్టిన వివాదాల్లో ఇది తాజాది. ప్రపంచకప్‌లో పాల్గొనడానికి వచ్చిన సెనెగల్ ఆటగాళ్లను అమెరికాలోని విమానాశ్రయంలో మితిమీరిన భద్రతా తనిఖీలకు గురిచేశారంటూ వచ్చిన ఒక వీడియో తీవ్ర కలకలం రేపింది. సాడియో మానే, కాలిడౌ కౌలిబాలీ వంటి సూపర్ స్టార్స్ ఉన్న ఈ సెనెగల్ జట్టు... విమానం దిగిన తర్వాత శాన్ ఆంటోనియోలోని ఎయిర్‌పోర్ట్ టార్మాక్‌పైనే మెటల్ డిటెక్టర్లతో భద్రతా తనిఖీలు చేయించుకుంటుండగా ఎవరో వీడియో తీసినట్లు ఆరోపణలు వచ్చాయి. స్పెయిన్ వంటి జట్లకు ఇలాంటి కఠినమైన తనిఖీలు చేయలేదని, కేవలం సెనెగల్ జట్టుకే ఎందుకు చేశారని పలువురు నెటిజన్లు ప్రశ్నించారు. న్యూయార్క్‌లో ఉజ్బెకిస్థాన్ జట్టుకు కూడా ఇలాంటి అనుభవమే ఎదురైందని మరికొందరు ఆరోపించారు. మరోవైపు, అమెరికాలో ప్రవేశానికి అనుమతించకపోవడంతో సోమాలియాకు చెందిన ప్రపంచకప్ రెఫరీ ఒకరు బుధవారం తన దేశానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు మద్దతుదారులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తదుపరి ప్రపంచకప్‌లో తాను భాగం కావాలని కోరుకుంటోన్నానని, సోమాలియా యువత తమ దేశాన్ని చూసి గర్వపడాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్ కోసం ఫీఫా తుది జాబితాలో చోటు దక్కించుకున్న తర్వాత ఒమర్ అర్తాన్ ప్రపంచ కప్‌లో అధికారికంగా వ్యవహరించనున్న సోమాలియాకు చెందిన మొదటి రిఫరీ కానున్నారు. ఆఫ్రికాలోని అగ్రశ్రేణి రిఫరీలలో ఒకరైన ఆయన.. 2025లో ఆ ఖండంలోని ఉత్తమ పురుష రిఫరీగా ఎంపికయ్యారు. శనివారం మియామి అంతర్జాతీయ విమానాశ్రయంలో అతడ్ని అడ్డుకోవడంపై అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ స్పందించింది. భద్రతాపరమైన ఆందోళన కారణంగా అనుమతించలేదని ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ఆ వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో ఆయన టోర్నమెంట్ రిఫరీల జాబితా నుంచి ఫీఫా తొలగించింది.గత వారం అర్తాన్‌కు అమెరికా పర్యటనకు వీసా జారీ అయిందని, దానిని ప్రాసెస్ చేసిన కెన్యాలోని సోమాలియా రాయబార కార్యాలయం తెలిపింది. అమెరికా, మెక్సికో, కెనడా సంయుక్తంగా ఈ టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇస్తున్నాయి. మియామిలోని వారి శిక్షణా కేంద్రంలో ఇతర ప్రపంచ కప్ రిఫరీలను అర్తాన్ కలవాల్సి ఉంది.